జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 144 విశాఖపట్నం | ఆదివారం 7 ఫిబ్రవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

## జనరల్ తిమ్మయ్య మ్యూజియాన్ని ప్రారంభించిన రాష్ట్రపతి



**బెంగళూరు, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** జనరల్ కేఎస్ తిమ్మయ్య మ్యూజియాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రం కొడగులోని మాడికేరిలో నిర్మించిన ఈ మ్యూజియాన్ని భార్యతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. మన సైన్యం చరిత్రలో అత్యుత్తమ సైనికులలో ఒకరి అసాధారణ పాత్ర, సమర్థతకు ఇది ప్రతిరూపమని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ట్వీట్ చేశారు. కర్ణాటకలోని కొడగు ప్రాంతానికి చెందిన జనరల్ కోదండర సుబ్బయ్య తిమ్మయ్య భారత సైన్యంలో ఒక విశిష్ఠ సైనికుడు. 1957 నుండి 1961 వరకు భారత ఆర్మీ చీఫ్‌గా ఉన్నారు. 1962లో భారత్, చైనా మధ్య యుద్ధవాతావరణం నెలకొన్న సమయంలో కీలకంగా వ్యవహరించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో పదాతిదళానికి నాయకత్వం వహించిన ఏకైక భారతీయుడు జనరల్ కేఎస్ తిమ్మయ్య. భారత సైన్యంలో విశిష్ఠ అధికారిగా ఆయన గుర్తింపు పొందారు. కొరియా యుద్ధం తరువాత యుద్ధ ఖైదీలను వారి దేశాలకు తిరిగి పంపే పనిలో ఐక్యరాజ్య సమితి విభాగానికి నాయకత్వం వహించారు. ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత 1964 జూలై నుండి డిసెంబరు 1965 వరకు సైప్రస్‌లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళానికి కమాండర్‌గా ఉన్నారు. అక్కడ విధులు నిర్వహిస్తూ 1965 డిసెంబర్ 18న మరణించారు.

## భూమి వైపు అమితవేగంతో దూసుకొస్తున్న గ్రహశకలం..

**హైదరాబాద్, ప్రజాపాలన :** అమెరికా స్టాచ్యూ ఆఫ్ లిబర్టీకి రెండు రెట్ల పరిమాణంలో ఉన్న ఓ గ్రహశకలం ఇప్పుడు భూమి దిశగా వస్తున్నట్టు శాస్త్రజ్ఞులు గుర్తించారు. దీనికి 2020 ఎక్స్ యూ6 అని నామకరణం చేశారు. దీని పొడువు 213 మీటర్లు కాగా, ఇది గంటకు 30,240 కిలోమీటర్ల వేగంతో దూసుకువస్తోంది. ఇది ఈ నెల 22 నాటికి భూమికి అత్యంత చేరువలోకి వస్తుందట. అయితే దీని వల్ల ప్రమాదమేమీ లేదని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చెబుతోంది. దీని వేగం దృష్ట్యా ఇది ప్రమాదకరమైనదే అయినప్పటికీ, ఇది నేరుగా భూమిని ఢీకొట్టే అవకాశాలు లేవని వెల్లడించింది. ప్రస్తుతానికి ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేసింది.



# మన విలువలకు న్యాయవ్యవస్థే ఆధారం

### గుజరాత్ హైకోర్టు డైమండ్ జూబ్లీ వేడుకల్లో మోదీ

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 6 ప్రజాపాలన :** మన దేశ న్యాయవ్యవస్థ ఎంతో గొప్పదని, ప్రజల హక్కులను పరిరక్షించడంలో, వ్యక్తిగత స్వేచ్ఛను నిలబెట్టుకోవడంలో నిబద్ధతతో పనిచేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. గుజరాత్ హైకోర్టు డైమండ్ జూబ్లీ వేడుకల్లో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి సమయంలోనూ మన న్యాయస్థానాలు ఉత్తమ పనితీరు కనబర్చాయని ప్రశంసించారు. 'శతాబ్దాలుగా మన సంస్కృతి, విలువలకు 'న్యాయవ్యవస్థ' ఆధారంగా ఉంటూ వస్తోంది. స్వరాజ్య భావనకు మూలాలు కూడా అందులోనే ఉన్నాయి. అదే మన స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత బలోపేతం చేసింది. రాజ్యాంగ నిర్మాతలు కూడా న్యాయవ్యవస్థకు అధిక ప్రాధాన్యం కల్పించారు. దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మన న్యాయవ్యవస్థ దృఢ నిశ్చయంతో పనిచేస్తోందని ప్రతి భారతీయుడు చెబుతాడు. న్యాయవ్యవస్థ తన సానుకూల దృక్పథంతో రాజ్యాంగాన్ని మరింత పటిష్ఠం చేసింది. దేశ ప్రజల హక్కులను పరిరక్షించడంలోనూ, జాతి ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితుల్లోనూ తన కర్తవ్యాన్ని ఉత్తమంగా నిర్వర్తించింది" అని ప్రధాని కొనియాడారు. కొవిడ్ మహమ్మారి వంటి విపత్కర సమయంలోనూ మన సర్వోన్నత న్యాయస్థానం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పని చేసిందని, ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ



మిగతా 2లో..

# భారత్ టీకా కోసం వరసలో 25 దేశాలు

### కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** భారత్‌లో తయారవుతున్న కరోనా టీకా కోసం మరో 25 దేశాలు వరసలో ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. ఇప్పటికే సుమారు 15 దేశాలకు టీకాలు సరఫరా చేసినట్లు శనివారం ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. 'ఇప్పటి వరకు సుమారు 15 దేశాలకు కరోనా టీకాలు అందించాం. మరో 25 దేశాలు ఆ వరసలో ఉన్నాయి. టీకాల విషయంలో భారత్ వ్యవహరిస్తున్న తీరు... ప్రపంచం ముందు సుమున్నతంగా నిలబెట్టింది' అని జై శంకర్ అన్నారు. గ్రాంట్ రూపంలో కొన్ని పేద దేశాలకు టీకాలను సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు. మరికొన్ని దేశాలు ఔషధ సంస్థలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం టీకా పంపిణీ జరుగుతోందన్నారు. కరోనా వైరస్ కట్టడికి భారత్ కొవిషీల్డ్, కొవాగ్జిన్ టీకాలకు అత్యవసర అనుమతులిచ్చిన సంగతి తెలిసిందే. వాటిని దేశ వ్యాప్తంగా జరుగుతోన్న టీకా కార్యక్రమంలో వినియోగిస్తుండటంతో పాటు.. ప్రపంచ దేశాలకు పంపిణీ చేస్తోంది. కొవిడ్ పోరాటంలో భారత్ చూపుతున్న చొరవకు అంతర్జాతీయంగా ప్రశంసలు




మిగతా 2లో..

# అధికారులను బెదిరించడం సిగ్గు చేటు: సజ్జల

**కడప, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** పంచాయతీ ఎన్నికలు ఊపందుకుంటున్న నేపథ్యంలో ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ వివాదాలు సృష్టిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏదో జరగరానిది జరుగుతుందనడం, అధికారులను బెదిరించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వ్యవహార శైలిపై ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్ఈసీ తీసుకున్న నిర్ణయంపై అధికారుల్లో భరోసా కల్పించే ప్రయత్నం చేసిన సీనియర్ మంత్రి పెద్దిరెడ్డిని ఇంటికి పరిమితం చేయడం తగదన్నారు.



**ఇలా ఎవరూ లేరు..**

సర్వాధికారాలు తనకే ఉన్నట్టు వ్యవహరిస్తున్న నిమ్మగడ్డ లాంటి కమిషనర్‌ను దేశ చరిత్రలో తొలి సారి చూస్తున్నామన్నారు. ఎంతో మంది ఎన్నికల కమిషనర్‌లు గా వ్యవహరించినా

మిగతా 2లో..

## దేశం కోసమే రైతుల శాంతియుత ఉద్యమం


### ట్విటర్‌లో రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** నూతన వ్యవసాయ చట్టాల ద్వారా దేశానికి నష్టం వాటిల్లుతుందని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. వీటి నుంచి దేశాన్ని రక్షించేందుకే రైతులు శాంతియుతంగా ఉద్యమం చేస్తున్నారన్నారు. నూతన వ్యవసాయ చట్టాల రద్దును డిమాండ్ చేయడంతో పాటు సరిహద్దుల్లో తమపై వేధింపులు ఆపాలంటూ శనివారం రైతులు దేశ వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. 'చక్కాజామ్' పేరుతో దేశ వ్యాప్తంగా 12-3 గంటల మధ్య రహదారులను దిగ్బంధిస్తామని వారు సోమవారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ హిందీలో ట్వీట్ చేసి, రైతులకు మద్దతు తెలిపారు. " దేశ ప్రయోజనాల కోసం

# టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రాజీనామా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ రాజీనామా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరసనగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం అమల్లోకి వచ్చిన తరువాతనే మిగతా 2లో..



# పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నాం..

### ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్..



**విజయవాడ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన:** పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎపి డిజిపి గౌతమ్ సవాంగ్ అన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు ఇప్పటివరకూ తమ నియంత్రణలోనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 9, 13, 17, 21 తేదీల్లో పంచాయతీ ఎన్నికల దృష్ట్యా క్షేత్ర స్థాయి నుండి చర్యలు చేపడుతున్నామన్నారు. బయట నుండి ఎటువంటి రక్షణ సిబ్బంది రావడం లేదని, తామే అన్నిఏర్పాట్లనూ పర్యవేక్షిస్తున్నామని వివరించారు. 655 మండలాల్లో 13,133 పంచాయతీలు, 1,30,749 వార్డుల్లో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 1,35,852 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఇందులో 6,254 తీవ్ర సమస్యాత్మక ప్రాంతాలు, 8,555 సమస్యాత్మక ప్రాంతాలు, 983 సమాజ వ్యతిరేక శక్తులు ఉన్న ప్రాంతాలుగా గుర్తించామని తెలిపారు. అలాగే మద్యం, నగదు రవాణాను చెక్‌పోస్టుల ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. కోడ్ ఆఫ్ కండక్ట్ తప్పిన వారిపై ఫ్లైయింగ్ స్క్వాడ్ల నిఘా

మిగతా 2లో..



## మన విలువలకు న్యాయవ్యవస్థే ఆధారం

(మొదటిపేజీ తరువాయి)

కేసులను విచారించడం గర్వంగా ఉందని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. హైకోర్టులు, జిల్లా స్థాయి కోర్టులు కూడా విధిగా బాధ్యతలు నిర్వర్తించాయని తెలిపారు. గుజరాత్ హైకోర్టును ఏర్పాటు చేసి 60ఏళ్లు పూర్తయిన సందర్భంగా డైమండ్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాని ప్రత్యేక తపాలా బిళ్లను కూడా విడుదల చేశారు.

## భారత్ టీకా కోసం వరసలో 25 దేశాలు

(మొదటిపేజీ తరువాయి)

దక్కుతున్నాయి. అలాగే సరిహద్దులో చైనాతో నెలకొన్న ప్రతిష్టంభన గురించి మంత్రి మాట్లాడారు. ఇప్పటికే ఇరు దేశాల మధ్య తొమ్మిది దఫాలుగా చర్చలు జరిగాయని తెలిపారు. లద్దాఖ్ సమస్య క్లిష్టమైందని, చైనా నుంచి ఎదురవుతోన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు సరిహద్దులో భారత్ భారీగా దళాలను మోహరించిందన్నారు.

## దేశం కోసమే రైతుల శాంతియుత ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

రైతులు శాంతియుత సత్యాగ్రహం చేస్తున్నారు. ఈ నూతన చట్టాల వల్ల రైతులకే కాదు దేశానికే ప్రమాదం. రైతులకు పూర్తిగా మద్దతిస్తున్నా." అని ఆయన ఆ ట్వీట్‌లో తెలిపారు. రైతుల నిరసన చేస్తున్న సరిహద్దుల వద్ద పలు వరుసల బారికేడ్లను ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ కేంద్రం వైఖరిని దుయ్యబట్టారు. కాగా రైతుల ఉద్యమానికి తమ మద్దతును కొనసాగిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ప్రకటించింది. కాంగ్రెస్ కార్యకర్తలు రైతులకు మద్దతుగా నిలుస్తారని తెలిపారు. ఈ రోజు ఉదయం ఒక మీడియా రిపోర్టును రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. అందులో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత దేశంలో పెట్రోల్, డీజిల్‌తో పాటు వంటగ్యాస్ ధరలు పెరిగాయని ఉంది. మోదీ ప్రభుత్వం దేశ బడ్జెట్‌తో పాటు సామాన్య గృహాల బడ్జెట్‌కు కూడా భంగం కలిగించిందని ఆయన వ్యాఖ్యను జత చేశారు.

## టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

తన రాజీనామాకు ఆమోదం తెలపాలని కోరారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు గంటా శ్రీనివాస్ శనివారం లేఖ రాశారు. మరోవైపు విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఉద్యోగ, కార్మిక సంఘాలు రోడ్డెక్కాయి. వీరికి స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు మద్దతుగా నిలిచారు. అందరూ కలిసి విశాఖలో భారీ ర్యాలీ నిర్వహించి.. తమ ఆందోళనను చాటిచెప్పారు. ఉద్యమకారుల త్యాగాలను వృథా కానివ్వబోమని, ఎట్టి పరిస్థితిలోనూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కానివ్వబోమని ప్రతినబూనారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందన్నారు. స్పెషల్ బ్రాంచ్, డయల్ 100, కాల్ సెంటర్లు, డ్రోన్లు, బాడీ వార్మ్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని, సోషల్ మీడియా వాచ్ కూడా ఎన్నికలపై ఉండనుందన్నారు. మీడియాలో వచ్చే వార్తలనూ పరిశీలనలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే 9,199 ఆయుధాలు తమ వద్ద డిపాజిట్ అయ్యాయని తెలిపారు. 1,47, 391 బైండోవర్, సెక్యూరిటీ కేసులు 12, 779 చేశామన్నారు. రూట్ మొబైల్స్ 1122, మొబైల్ చెక్ పోస్టులు 199 ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు ముందు 44 నేరాలు జరిగాయన్నారు.

## అధికారులను బెదిరించడం సిగ్గు చేటు: సజ్జల

(మొదటిపేజీ తరువాయి)

ఇలా ఎవరూ లేరన్నారు. గతంలో కంటే ఏపీలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ఏకగ్రీవాలు ఎక్కడ ఎక్కువయ్యాయని ప్రశ్నించారు. రాయలసీమ జిల్లాల్లో 50శాతం కూడా ఏకగ్రీవాలు కాలేదని తెలిపారు. ఏకగ్రీవాలు జరగడం ఏ రకంగా నేరమవుతుందని ప్రశ్నించారు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి చికాకు కలిగించడం చంద్రబాబుకు అలవాటేనని మండిపడ్డారు. చంద్రబాబు ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. బెదరగొట్టి కమీషన్‌ను పావులా వాడుకోవాలని చూస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా జరిగే ఎన్నికల్లో ఏకగ్రీవాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

**పెద్దిరెడ్డి ఘటనపై కోర్టుకెళ్తాం: మిథున్ రెడ్డి**

మంత్రి పెద్ది రెడ్డిని ఇంటికి పరిమితం చేయాలనడంపై కోర్టుకెళ్తామని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. ఎన్నికల అధికారులను బెదిరించేలా ఎస్ఈసీ తీరు ఉందని మండిపడ్డారు. గుంటూరు, చిత్తూరులో ఉన్నది ఎస్ఈసీ నియమించిన కలెక్టర్లేననీ.. మరి ఆ జిల్లాల్లోనే ఎక్కువ ఏకగ్రీవాలు ఎందుకయ్యాయయని ప్రశ్నించారు.

**ఏకగ్రీవాలు ఆపాలనడం దారుణం: మోపిదేవి**

ఎన్నికలను ఎస్ఈసీ వివాదాల్లోకి నెడుతున్నారని వైకాపా ఎంపీ మోపిదేవి వెంకటరమణ అన్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి మొగ్గు ఉండటం సహజమేనని తెలిపారు. గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో ఏకగ్రీవాలు ఆపాలనడం దారుణన్నారు. ఆధిపత్య పోరు ఎక్కువగా ఉండేది స్థానిక ఎన్నికల్లోనేనని చెప్పారు. ఏకగ్రీవాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగవన్న ఆయన.. నిమ్మగడ్డ ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయన్న నమ్మకం తమకు లేదని చెప్పారు.

# ఏపీలో మూడో దశ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

**అమరావతి, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్‌లో మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఇవాళ్టి నుంచి ప్రారంభమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నికకు నామపత్రాలు స్వీకరిస్తారు. ఈనెల 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకు నామి నేషన్ల దాఖలుకు అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 20 రెవెన్యూ డివిజన్లలో 160 మండలాల్లో మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, పాలకొండ రెవెన్యూ డివిజన్ల పరిధి లో 9మండలాల్లో, విజయనగరం జిల్లాలోని విజయనగరం రెవెన్యూ డివిజన్ పరిధిలో 9 మండలాల్లో, విశాఖపట్నం జిల్లాలోని పాడేరు రెవెన్యూ డివిజన్‌లో 11 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరం, ఎటపాక రెవెన్యూ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో, పశ్చిమగోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెం, ఏలూరు, కక్కునూరు రెవెన్యూ డివిజన్లలోని 11 మండలాల్లో, కృష్ణా జిల్లా మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని 12 మండలాల్లో, గుంటూరు జిల్లా గురజాల రెవెన్యూ డివిజన్ లోని 9 మండలాల్లో, ప్రకాశం జిల్లాలోని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో 15 మండలాల్లో, నెల్లూరు జిల్లాలోని గూడూరు, నాయుడుపేట రెవెన్యూ డివిజన్లలో 15 మండలాల్లో, కర్నూలు జిల్లాలో ఆదోని, కర్నూలు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 14 మండలాల్లో, అనంతపురం జిల్లాలోని అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 19 మండలాల్లో, కడప జిల్లాలలో.. రాజంపేట, కడప రెవెన్యూ డివిజన్లలోని 11 మండలాల్లో, చిత్తూరు జిల్లాలోని మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో 14 మండలాల్లో మూడో దఫా పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారు. ఈనెల 9న నామినేషన్ల పరిశీలన చేపడతారు. ఈనెల 12న మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఈనెల 17న పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు మధ్యాహ్నం 4గంటలకు ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాలు వెల్లడిస్తారు.

# ఎవరి బలమెంత?

**విజయవాడ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** బీజెపి ? జనసేన పొత్తు ఎలా ఉండబోతుంది ? ఈ రెండిటి కలయిక తో పెరిగే ఓట్ల శాతం ఏ మేరకు ఉంటుంది ? గత ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు వచ్చిన ఓట్ల శాతం కలిపితే పదిశాతం లోపే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాల్లో మూడో ప్రధాన పక్షంగా వీరు వ్యవహరిస్తున్నారు. అయితే ప్రధాన ప్రతిపక్షం తెలుగు దేశం పార్టీ స్థానాన్ని చేరుకునేందుకు కమలం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా గతానికి భిన్నంగా రాజకీయాలను వేడెక్కిస్తుంది. కేంద్రంలో మోడీ చరిష్మాకి పవన్ సినీ గ్లామర్ తోడైతే తమకు తిరుగులేదన్నది వారి అంచనా. ఎపి రాజకీయాల్లో బిజెపి ? జనసేన లపొత్తు ప్రభావం ఏ మేరకు ఉండబోతుందన్నది త్వరలో జరగనున్న స్థానిక పంచాయితీ ఎన్నికలు కొంత మేర తేల్చేయనున్నాయి. వాస్తవానికి స్థానిక ఎన్నికలు పార్టీ రహితంగా జరగనున్నాయి. అదీగాక అధికారపార్టీ ఏది ఉంటే దానివైపే ప్రజలు మొగ్గు చూపడం రివాజుగా వస్తున్నదే. అయితే గ్రామాల్లో వాతావరణం భిన్నంగా ఉంటుంది. ప్రధానంగా రెండు గ్రూప్ లే ఎక్కువగా గ్రామాల్లో రాజకీయాలు సాగిస్తుంటాయి. మూడో పక్షానికి అక్కడ ఎక్కువగా స్థానం ఉండదు. కానీ ఈసారి బిజెపి ? జనసేన టీం మూడో పక్షం రూపంలో పంచాయితీ వార్ లో ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇదే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారనుంది. అధికార వైఎస్సాఆర్ పార్టీ, ప్రధాన పక్షం టిడిపి, మూడో పక్షం గా బిజెపి ? జనసేన రంగంలో ఉండనున్నాయి. ఇప్పటికే 151 నియోజకవర్గాల్లో వైసిపి ఎమ్మెల్యేలదే హవా. వారి కనుసన్నల్లో జరిగే పంచాయితీ ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయో అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏకగ్రీవాలు కాకుండా ఎన్నికలు జరిగే చోట ముక్కోణపు పోటీ ఉంటే అధిక నష్టం టిడిపికే ఉండబోతుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. అదే జరిగితే బలమైన ద్వితీయ శ్రేణి నాయకత్వం కలిగి ఉన్న టిడిపి కి తీరని నష్టమే కలగనుంది. ఆ నాయకత్వం బలహీనపడితే పార్టీ పునాదులే కదిలే ప్రమాదం పొంచి ఉందంటున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల టిడిపి రాజకీయ చరిత్రలో ఎన్నో సంక్షోభాలు చవి చూసింది. అయితే తెలుగుదేశం ద్వితీయ శ్రేణి నాయకత్వం బలంగా ఉండటంతో ఆ పార్టీ వాటిని అన్ని సమర్ధంగా అధిగమించింది. ఇప్పుడు ఏరి కోరి తెచ్చుకున్న ఈ ఎన్నికల వల్ల విపక్షాల సత్తా తేలిపోనుంది.

# కెప్టెన్‌కు రైతు సెగ

**ఛండీఘడ్, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో దూకుడు పెంచుతున్నారు. అన్ని అంశాలను తనకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో రెండేళ్లలో పంజాబ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరోసారి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఆయన గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. కెప్టెన్ అమరీందర్ సింగ్ కు మంచి పేరు ఉంది. నిజాయితీ పరుడన్నది వాస్తవం. అయితే గత రెండు నెలలుగా జరుగుతున్న రైతు ఉద్యమాన్ని కూడా అమరీందర్ సింగ్ వెనక ఉండి నడిపిస్తున్నారన్న ప్రచారం అయితే ఉంది. ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతుల్లో ఎక్కువ మంది పంజాబ్, హర్యానాకు చెందిన వారే. ఇక్కడ చేస్తున్న రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ ఉన్నారని, అందుకే రోడ్డు మీద కూడా వారికి అన్ని రకాల సదుపాయాలు దక్కుతున్నాయి.

నిజానికి దేశంలో అన్ని రాష్ట్రాల రైతుల కన్నా పంజాబ్ రైతులు ధనికులుకేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో అమరీందర్ సింగ్ తీర్మానం చేశారు. రాహుల్ గాంధీని పంజాబ్ కు పిలిపించి మరీ ట్రాక్టర్ ర్యాలీని రైతులకు మద్దతుగా నిర్వహించారు. ఇప్పటికే అకాలీదళ్ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చి విడిగా పోటీ చేసింది. బీజేపీ, అకాలీదళ్ విడివిడిగా పోటీ చేస్తే తమకు కలసివస్తుందని అమరీందర్ సింగ్ అంచనాలో ఉన్నారు. కానీ ఇటీవల రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో రైతుల ర్యాలీలో తలెత్తిన ఘర్షణలు అమరీందర్ సింగ్ కు ఇబ్బందికరంగా మారే అవకాశముందంటున్నారు. ఇప్పటికే బీజేపీ దీనిపై ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఢిల్లీ ఘటనల వెనక అమరీందర్ ప్రమేయం ఉందని అకాలీదళ్ సయితం ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళుతుంది. అందుకే అమరీందర్ ఘటన జరిగిన రోజే స్పందించారు. ఇది తనకు షాకింగ్ న్యూస్ అని చెప్పారు.

కొన్ని శక్తులు ఇందులోకి చేరి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఢిల్లీ నగరం నుంచి తిరిగి బోర్డర్ కు చేరుకోవాలని అమరీందర్ పిలుపునివ్వడం విశేషం. మొత్తం మీద అమరీందర్ పై ఇన్నాళ్లకు విపక్ష పార్టీలకు రైతు ఉద్యమంలో తలెత్తిన హింస ఆయుధంగా దొరికింది.

# కరోనా.. భారత్‌ను ప్రశంసించిన డబ్ల్యూహెచ్ఓ




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** కరోనా వైరస్ విజృంభణను కట్టడి చేయడంలో భారత్ చెప్పుకోదగ్గ పురోగతి సాధించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ప్రశంసించారు. జెనీవాలో మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తీసుకుంటున్న చర్యలను ప్రధానంగా ప్రస్తావించారు. 'కరోనా వైరస్ విజృంభణను అడ్డుకోవడంలో భారత్ గొప్ప పురోగతి సాధించింది. చిన్నపాటి ప్రజారోగ్య పరిష్కారాలను పాటించగలిగితే.. వైరస్‌ను ఓడించవచ్చని ఇది మనకు చూపిస్తోంది. ఈ క్రమంలో టీకాలను జోడించడంతో, మనం మెరుగైన ఫలితాలను ఆశించవచ్చు' అని టెడ్రోస్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌లో కరోనా వైరస్ వెలుగుచూసిన దగ్గరి నుంచి.. సెప్టెంబర్ నెల మధ్య వరకు కేసుల్లో భారీ పెరుగుదల కనిపించింది. ఒక దశలో కేసులు లక్షకు చేరువయ్యాయి. అయితే, ఆ తరవాత నుంచి రోజూవారీ కేసులు తగ్గుతూ వస్తున్నాయి. ప్రస్తుతం 10 వేల నుంచి 20 వేల మధ్యలో కొత్త కేసులు బయటపడుతున్నాయి. ఒక్కోసారి పదివేల దిగువకు పడిపోతున్నాయి. ఎప్పటికప్పుడు కొవిడ్ పరిస్థితులను పర్యవేక్షించి, తదనుగుణంగా మార్గదర్శకాలు జారీ చేస్తున్నామని ఇటీవల కేంద్ర మంత్రి అశ్వినీ చౌబే పార్లమెంట్‌లో వెల్లడించారు. తాజాగా దేశంలో 11,713 కొత్త కేసులు వెలుగుచూడగా..95 మరణాలు సంభవించాయని శనివారం కేంద్రం వెల్లడించింది.

## త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ షెడ్యూల్

**విజయవాడ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ రాబోతోందా.. ఎస్ఈసీ ఆ దిశగా పావులు కదుపుతుందా అంటే అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి. రేషన్ వాహనాల వినియోగం ఆంక్షలపై ఇచ్చిన ఆదేశాల్లో ఈ ప్రస్తావన వచ్చింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు అయ్యేంత వరకూ రంగులు మార్చిన రేషన్ సరఫరా వాహనాలే వినియోగించాలని ఎస్ఈసీ సూచించింది. దీంతో ఎన్నికలపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నెల 20 తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఎస్ఈసీ రాష్ట్రంలో రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించిన వాహనాల రంగులను వెంటనే మార్చాలని ఆదేశించారు. వాహనాలపై అధికార వైఎస్సార్‌సీపీ జెండాకు సంబంధించిన రంగులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీలకు సంబంధం లేని రంగులు వేసి రేషన్ డోర్ డెలివరీ వాహనాలు తిప్పాలని ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ ఆదేశాలు జారీ చేశారు. అప్పటి వరకు గ్రామాల్లో వాహనాలతో రేషన్ పంపిణీ నిలిపివేయాలని తేల్చి చెప్పారు. రంగులు మార్చాకే వాహనాల ద్వారా పంపిణీకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం ఈ వాహనాలను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ రేషన్ వాహనాలకు సంబంధించిన ఆదేశాల్లోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రస్తావన వచ్చింది.

## గుబ్బా సత్రం వార్షికోత్సవం సందర్భంగా బర్డ్ ట్రస్టుకు రూ. 5 లక్షలు విరాళం

**తిరుమల, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** తిరుమలలోని గుబ్బా సత్రం 33వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గుబ్బా ట్రస్టు ఛైర్మన్ అశ్వనీ కుమార్, మేనేజింగ్ ట్రస్టీ జీవన్‌కుమార్ శనివారం బర్డ్ ట్రస్టుకు రూ.5 లక్షల విరాళాన్ని టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డికి అందించారు. సత్రం వార్షికోత్సవానికి టిటిడి ఛైర్మన్‌ను ఆహ్వానించారు. సత్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు చిప్పగిరి ప్రసాద్ పాల్గొన్నారు.

## జగన్ కుతంత్రాన్ని అడ్డుకుంటాం

**టీడీపీ అధినేత చంద్రబాబు**

**అమరావతి, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** విశాఖ ఉక్కు ఆంధ్రుల శాశ్వత హక్కు. దీనిని ప్రైవేటుపరం చేయాలని చూస్తే ఉద్యమం తప్పదని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. లక్షలాది మంది ఏళ్ల తరబడి ఉద్యమించి, 32 మంది ప్రాణ త్యాగంతో విశాఖ ఉక్కును సాధించుకున్నారని ట్విటర్ వేదికగా గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని తుక్కు కింద కొనేసి, రూ.లక్షల కోట్లు కొట్టేదామను కుంటున్న జగన్‌రెడ్డి గ్యాంగ్ కుతంత్రాన్ని ప్రజల మద్దతుతో అడ్డుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు." అభివృద్ధి వికేంద్రీకరణకే విశాఖలో పరిపాలనా రాజధాని అన్న జగన్.. ఇప్పటికే ఆ పేరుతో విశాఖలో కొండలు, గుట్టలు మింగేశారు.. భూములు ఆక్రమించేశారు. ఇప్పుడు విశాఖ ఉక్కుపై పడ్డావా?. ప్రత్యక్షంగా 18వేల మంది శాశ్వత ఉద్యోగులు, 22వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పించే విశాఖ ఉక్కుని ప్రైవేటు పరం చేస్తుంటే ముఖ్యమంత్రిగా నీ బాధ్యత ఏంటి?. నీపై ఉన్న 31 కేసుల మాఫీ కోసం 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది లోక్‌సభ సభ్యులు, ఆరుగురు రాజ్యసభ సభ్యుల్ని కేంద్రానికి తాకట్టు పెట్టేశావు. గతంలో వాజ్‌పేయీ ప్రభుత్వ హయాంలో ఇదే పరిస్థితి వస్తే... కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విశాఖ ఉక్కును కాపాడింది అప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం. ఆ పని ఇప్పుడు మీరెందుకు చేయరు?. దిల్లీని ఢీ కొడతా, మోదీ మెడలు వంచుతానని ప్రగల్భాలు పలికే జగన్‌రెడ్డీ... నీ క్విడ్ ప్రోకో దోపిడీ బుద్ధిని పక్కనపెట్టు. తెలుగు వారి ఉద్యమఫలం, విశాఖ మణిహారం ఉక్కు కర్మాగారాన్ని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిగా నీపై ఉందని గుర్తుంచుకో" అని చంద్రబాబు ట్విటర్‌లో పేర్కొన్నారు.

# ఎవ్వరు బెదిరించినా భయపడొద్దు : ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్

**అమరావతి, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి రాజ్యాంగ రక్షణ ఉంటుందని, ఎలాంటి అభద్రత అవసరం లేదని ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఎస్ఈసీ రక్షణ కవచంలో ఉంటారని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకున్నా ఎస్ఈసీ ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, దీనిపై సుప్రీంకోర్టు నుంచి కూడా స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని వివరించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులపై ముందస్తు అనుమతి లేకుండా చర్యలను నిషేధిస్తూ త్వరలోనే ఉత్తర్వులు జారీచేస్తామన్నారు. ఎన్నికల సిబ్బందిని బెదిరించే ప్రకటనలు అవాంఛనీయమని, అధికారులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు అనైతికమని ఆక్షేపించారు. ఎన్నికల సిబ్బందిని అస్థిరపరిచే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబో మన్నారు. వ్యక్తులు ఎవరైనా తాత్కాలికమేనని, వ్యవస్థలే శాశ్వతమన్న నిజాలను గుర్తించాలని నిమ్మగడ్డ రమేశ్ కుమార్ సూచించారు.

## ప్రజలంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు

శాసనసభ్యులుజగన్ మోహన్



**వీరులపాడు, ఫిబ్రవరి 6 ప్రజాపాలన :** మండలపరిధిలో జమ్మవరం, పొన్నవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలోశాసనసభ్యులు జగన్‌మోహన్‌రావు పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని జమ్మవరం , పొన్నవరం గ్రామ పం చాయతీలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డు సభ్యులను గెలి పించాలన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అ మలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కు టుంబంలో లబ్ధి జరిగిందని, ప్రజలంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. గ్రామాల అభి వృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామని ,వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిం చి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# గ్రామ పంచాయతీలకు సర్పంచులకు 1251, వార్డు నెంబర్లకు 60 75 నామినేషన్ దాఖలు

## సబ్ కలెక్టర్ శ్రీనివస్ నుపూర్ అజయ్ కుమార్



**నరసరావుపేట. ప్రజాపాలన :** నరసరావుపేట డివిజన్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఘట్టం ముగిసింది .మొత్తం డివిజన్ పరిధిలో 236 గ్రామపంచాయతీలకు 2356 వార్డు లకు సంబంధించి నామినేషన్లు దాఖలు చేశారు సర్పంచులకు 1251, వార్డు మెంబర్లకు 6075 నామినేషన్లు దాఖలయ్యాయి నరసరావుపేట సబ్ కలెక్టర్ శ్రీనివాస్ అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నర్పంచు లకు సంబంధించి 52 నామినేషన్లు, వార్డు నెంబర్ లకు సంబంధించి 106 నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయి అని తెలిపారు . ఏడో తారీఖు తిరస్కరణకు గురైన నామినేషన్లపై అప్పీల్ కు అవకాశం ఇచ్చామని పరిశీలన అనంతరం విచారించి ఆమోదించుట, తిరస్కరించుట అనేది తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఎనిమిదో తారీకు మధ్యాహ్నం 3 గంటల లోపు సర్పంచి వార్డు మెంబర్లు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్న కొరకు సంబంధిత ఎన్నికల అధికారికి ఉపసంహరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. 13వ తారీకు పోలింగ్ 6 గంటల 30 నిమిషాల నుండి మూడు గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అనంతరం అదేరోజు ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తామని తెలియజేశారు. సదరు ఎన్నికల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణకు సబ్ కలెక్టర్ కార్యాలయం, గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ఎవరైనా ఎన్నికల ఎన్నికల విధులకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఈ ఈ క్రింది కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నరసరావుపేట సబ్ కలెక్టర్ కార్యాలయం ఫోన్ నెంబర్ ...08647 222039.. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం సెల్ నెంబర్ ...918632222250 ,918632218089.

## గేట్ 2021 పరీక్షలు ప్రారంభం



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో శనివారం గేట్ 2021 పరీక్షలు ప్రారంభమైనయని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఆధ్వర్యములో నిర్వహిస్తున్నా గ్రాడ్యుయేట్ అడ్మిషన్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) – 2021 పరీక్షలను తమ కళాశాలలోని టిసియస్ ఐయాన్ సెంటర్ నందు ఆన్ లైన్ పద్ధతిలో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ పరీక్షలకు పరిశీలకులుగా ఐఐటి మద్రాసు నుంచి డాక్టర్ వేణుచంద్ర, యం గ్రేసి రఘుకాంతలు విచ్చేశారని తెలిపారు. ఈ గేట్ పరీక్షలు ఫిబ్రవరి నెల 6, 7 తారీఖులు మరియు 13, 14 తారీఖులలో తమ కళాశాలలో నిర్వహిస్తారన్నారు. ఈ రోజు ఉదయం 145 మంది విద్యార్థులకు గాను 123 విద్యార్థులు, సాయంత్రం 127 మందికి గాను 112 మంది హజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు ప్రిసైడింగ్ ఆఫీసరుగా డాక్టర్ పి రవికుమార్, డెప్యూటి ప్రిసైడింగ్ ఆఫీసర్లు గా డాక్టర్ ఎస్విడి అనిల్ కుమార్ వ్యవహరిస్తున్నారు.

## విశాఖ ఉక్కును కాపాడుకోవడం ఆంధ్రుల హక్కు

### నవతరంపార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డా.గోదా రమేష్ కుమార్



**నరసరావుపేట . ప్రజాపాలన :** విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడం ప్రతిఒక్క ఆంధ్రుని హక్కు అని నవతరం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ గోదా రమేష్ కుమార్ అన్నారు. ఈరోజు స్థానిక నరసరావుపేటలోని నవతరంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ సుమారు లక్షమంది ఉపాధిపొందుతున్న విశాఖలోని ఉక్కుకర్మాగారాన్ని కేంద్రప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని చూస్తే సహించేది లేదని అప్పట్లో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించేందుకు స్థానిక రైతులు తమ పండించే పంట పొలాలలను సైతం ప్రభుత్వానికి అప్పగించి తమ త్యాగఫలం వలన ఎంతోమంది ఉపాధిపొందుతారని భావిస్తే ఇప్పుడు కేంద్రప్రభుత్వం అనాలోచిత నిర్ణయం తీసుకోవడం బాధాకరమని తక్షణమే విశాఖలోని ఉక్కు కర్మాగారాన్ని కేంద్రప్రభుత్వం ప్రైవేట్ రంగానికి అప్పగించకుండా అడ్డుకునేందుకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఆంధ్రుల మంతా చేయిచేయి కలిపి ఉద్యమ కార్యచరణకు సిద్దం కావాల్సిన ఆవశ్యకత ఉందని సుమారు లక్ష కుటుంబాలు జీవనాధారం కోల్పోయి రోడ్డు మీద పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఆంధ్రునిపై ఉందని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేయకుండా ఆంధ్రప్రదేశ్ లోని అన్ని రాజకీయ పార్టీల ఎంపీలు ప్రధాని, వివిధ కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలను అందజే యడమే కాకుండా పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం కాకుండా చూడాలని అప్పటికీ కేం ద్రప్రభుత్వం తమ మొండివైఖరిలో మార్పులేని పక్షంలో తమిళనాడులో జల్లికట్టు ఉద్యమం మాదిరి అన్ని రాజకీయ పార్టీలు అఖిలపక్షంగా ఏర్పడి రోడ్లపై ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని తక్షణమే బిజెపి,జనసేన నేతలు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపు కొని ప్రధానిని కలవాలని ఆంధ్రప్రదేశ్ లోని పలువురు ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి పెంచి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.

## ఇంటింటి రేషన్ డ్రైవర్లకు 21 వేలు



**విజయవాడ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** ఏపీలో రేషన్ డోర్ డెలివరీ వాహనదారులకు జగన్ సర్కార్ శుభవార్త చెప్పింది. ప్రతి నెలా ఇచ్చే చెల్లింపుల్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఒక్కొక్క వాహనదారుడికి ప్రస్తుతం మొత్తం రూ.16 వేలు చెల్లిస్తున్నారు. వాటిలో అద్దె కింద రూ.10 వేలు, పెట్రోల్ నిమిత్తం రూ.3 వేలు, హెల్పర్ చార్జీల కోసం రూ.3 వేలు (మొత్తం రూ.16వేలు). వారు క్షేత్రస్థాయిలో పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం అద్దెను రూ.10 వేల నుంచి రూ.13 వేలకు, వాహన దారుడి సహాయకుడికి చెల్లించే హెల్పర్ చార్జీలను రూ.3 వేల నుంచి రూ.5 వేలకు పెంచాలని నిర్ణయించింది. పెట్రోల్ కోసం రూ.3 వేలు చెల్లిస్తారు. అంటే రూ.16 వేలకు బదులు రూ.21వేలు అందజేయను న్నారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఒక్కో వాహనదారుడికి నెలకు రూ.5 వేల చొప్పున అదనంగా అందుతుంది. వాహనాన్ని శుభ్రంగా ఉంచారా లేదా అనే విషయాన్ని తహసీల్దార్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తారు. వాహనం శుభ్రంగా లేకపోతే అదనంగా చెల్లిస్తున్న మొత్తంలో కోత విధించేలా చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు.రేషన్ డోర్ డెలివరీ కోసం ప్రభుత్వం మొత్తం 9,260 మొబైల్ వాహనాలను సమకూర్చింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2,300, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 700, బీసీ కార్పొరేషన్ ద్వారా 3,800, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 660, ఈబీ (ఎకనామికల్లీ బ్యాక్‌వార్డ్) కార్పొరేషన్ ద్వారా 1,800 మందికి వాహనాలను అందజేశారు. ఒక్కో వాహనం ధర రూ.5,81,000 కాగా.. అందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.3,48,600 అందింది. బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.1,74,357.. లబ్ధిదారుని వాటా కేవలం రూ.58 వేలే. బ్యాంకు లింకేజీ రుణం చెల్లించేందుకు వీలుగా పౌర సరఫరాల శాఖ ప్రతి నెలా అద్దె చెల్లించేలా చేశారు.

## కేసనపల్లి వైసీపీ అభ్యర్థిగా వినుకొండ చిన్న కోటేశ్వరరావు నామినేషన్ దాఖలు



**దాచేపల్లి, ప్రజాపాలన :** దాచేపల్లి మండలం కేసనపల్లి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయం లో వైసీపి వారికి టిడిపి అభ్యర్థులకు చిన్న ఘర్షణ చోటు చేసుకుంది .

## గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం

**వీరులపాడు, ఫిబ్రవరి6 ప్రజాపాలన :** వీరులపాడు మం డలం గూడెం మాధవరం గ్రామంలో ఏరులై పారుతున్న మద్యంఅధికార పార్టీ అండదండలతో కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వైకాపా నాయకులు స్థానిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థికీ ఎదురు దెబ్బ తగిలను 0దా అవునా అంటున్నారు స్థానికులుగెలుపు గుఱ్రా ల సవారీ లో గెలుపెవరిది?

## జగన్‌కు దొరికిపోయిన నిమ్మగడ్డ



**విజయవాడ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఊహించని విధంగా ఇప్పుడు ప్రభుత్వం చేతిలో చిక్కారు. ఆయన దూకుడుతో వెళ్లి ని బ ం ధ.ˊ న ల న ు పట్టించుకోలేదు. హైకోర్టు కూడా దీనికి అభ్యంతరం తెలపడంతో ఇప్పుడు నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రభుత్వ నిర్ణయం కోసం వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ ఎన్నికల్లో పారదర్శకత, పర్యవేక్షణ కోసం నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఈ ? వాచ్ పేరుతో యాప్ ను తయారు చేయించారు.అయితే ఈ ? వాచ్ యాప్ ప్రయివేటు వ్యక్తులు తయారు చేశారని, దీనికి ప్రభుత్వం ఆమోదం కూడా పొందలేదని ప్రభుత్వం వాదిస్తుంది. హైకోర్టు సయితం భద్రతా పరమైన అనుమతులు లేకుండా ఈ యాప్ ను వినియోగించవద్దని సూచించింది. భద్రతపరమైన అనుమతులు వచ్చిన తర్వాతనే వినియోగించాలని ఆదేశించింది. ఈ నెల 9వ తేదీన ఈ యాప్ అంశంపై విచారణకు వాయిదా వేసింది.నిమ్మగడ్డ రమేష్ కుమార్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ తరుపున రూపొందించిన యాప్ ను అత్యంత గోప్యంగా ఉంచారు. ఏదైనా యాప్ ను ఆవిష్కరించాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ప్రభుత్వ సాంకేతిక శాఖ నుంచి ఈ అనుమతులను ఎవరైనా పొందాల్సి ఉంటుంది. యాప్ కోసం ప్రభుత్వం నుంచి ఐదు రకాల అనుమతులను పొందాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఈ అనుమతులేవీ తీసుకోకుండానే యాప్ ను ఆవిష్కరించారు.హైకోర్టు ఆదేశాల తర్వాత నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రభుత్వ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ యాప్ సర్వర్ కూడా ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తుండటాన్ని ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతోంది. కేంద్ర ఎన్నికల కమిషన్ కు చెందిన సీ విజిల్ యాప్, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన యాప్ కూడా ఉంది. అయితే వీటిని వేటిని ఉపయోగించకుండా నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రత్యేకంగా యాప్ ను తయారు చేయించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం దీనికి అనుమతులు ఇవ్వడం కష్టమేనంటున్నారు. హడావిడిగా నిమ్మగడ్డ రమేష్ కుమార్ తీసుకున్న నిర్ణయం వివాదానికి కారణమయింది.

## పంచాయితీ పోరు షురూ...

**విజయవాడ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** రాష్ట్రంలో పంచాయతీ పోరు ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం టీడీపీ దూకుడు పెంచేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. అయితే.. ఇప్పటి వరకు ఉన్న క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనిస్తే.. టీడీపీకి అంత సానుకూల పవనాలు అయితే వీచడం లేదు. ఎందుకంటే.. రాష్ట్ర వ్యాప్తంగా 130కి పైగా నియోజకవర్గాల్లో నాయకత్వ లేమి.. స్పష్టంగా కనిపిస్తోంది. నాయకులు ఉన్న చోట కూడా ఒకరితో ఒకరు కీచులాడుకుంటున్నారు. ఆధిపత్య పోరు తీవ్రంగా సాగుతోంది. అదే సమయంలో అసంతృప్తి కూడా పార్టీలో విభేదాలకు కారణమవుతోంది. ఈ పరిణామాలే గత సాధారణ ఎన్నికల్లో పార్టీని తీవ్రంగా దెబ్బతీశాయి. ఇక, ఇప్పుడు పంచాయతీ పోరులోనూ ఇదే తరహా పరిస్తితి ఎదరయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ మాటకు వస్తే 47 నియోజకవర్గాల్లో ఇన్‌చార్జులు ఏ మాత్రం యాక్టివ్‌గా లేరని చంద్రబాబు ఇటీవల స్వయంగా చెప్పారు. మొత్తంగా చూస్తే.. టీడీపీకి ఆశించినమేరకు ఫలితం దక్కేలా కనిపించడం లేదు. బహుశ ఈ విషయం.. టీడీపీ అధినేత చంద్రబాబుకు తెలిసిపోయిందో ఏమో.. వెంటనే ఆయన ప్లేట్ మార్చారు. టీడీపీ ఓడిపోయినా అంటే.. మెజారిటీ గ్రామ పంచాయతీలను రాబట్టుకోలేక పోయినా.. లేక..వైసీపీ సాధారణ ఎన్నికల్లో లాగానే వార్ వన్ సైడ్ చేసి భారీ సంఖ్యలో పంచాయతీలను కైవసం చేసుకున్నా.. టీడీపీని రక్షించుకునే మార్గం దిశగా చంద్రబాబు ఆలోచన చేశారు. అదే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది.ఆది నుంచి కూడా రాజకీయ వ్యూహాలు వేయడంలో చంద్రబాబు.. తనకు తానే సాటి అన్న విధంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇక, తాజా పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ అనుకూలురు భారీ సంఖ్యలో పంచాయతీలు కైవసం చేసుకుంటే వైసీపీపై రెండేళ్లు రాకుండానే వ్యతిరేకత పెరిగిపోయిందని? జగన్ పాలనకు వ్యతిరేకతగా ప్రచారం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో రేపు టీడీపీకి వ్యతిరేకత వస్తే.. బలవంతపు ఏకగ్రీవాలు చేయిం చారని.. ఎన్నికల్లో అవినీతి చోటు చేసుకుందని.. ఇలా జగన్‌పై నిందలు వేసేందుకు రెడీ అయ్యారు. మరోవైపు.. పంచాయతీల్లో ఏకగ్రీవాలు సహజం. అయితే.. ఇలా జరిగేందుకు ఛాన్స్ ఇవ్వొద్దంటూ.. టీడీపీ నేతలనే చంద్రబాబు ఆదేశించడం.. గమనార్హం. ఏదేమైనా? అయితే అటు–కాకుంటే ఇటు! అన్న విధంగా చంద్రబాబు వైఖరి ఉందని అంటున్నారు పరిశీలకులు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 7 ఫిబ్రవరి 2021

# కనీవినీ ఎరుగని రైతు పోరాటం

నూతన వ్యవసాయ చట్టాలపై కొనసాగుతున్న రైతుల నిరసన.. కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీని సాధించుకోవడానికి లేక మూడు కొత్త చట్టాల రద్దు కోసం మాత్రమే కాదు. తగిన విలువను చెల్లించకుండానే రైతుల శ్రమశక్తిని అపహరించుకుపోవాలని చూస్తున్న భారతీయ సంపన్న పెట్టుబడిదారులను నిలువరించడానికే ఇప్పుడు రైతుల పోరాటం జరుగుతోంది. ఈ పోరులో సిక్కు కమ్యూనిటీకి చెందిన రైతులే ఎక్కువగా ముందుపీఠిన నిలబడటానికి అనేక కారణాలు తోడవుతున్నాయి. ఎలాంటి చర్చలూ లేకుండా, రైతు సంఘాలను విశ్వాసంలోకి తీసుకోకుండానే.. కేంద్రప్రభుత్వం వివాదాస్పదమైన ఈ మూడు సాగు చట్టాలను పార్లమెంటులో హడావుడిగా ఆమోదింపజేసుకున్నప్పుడే దాంట్లోని ప్రమాదాన్ని పంజాబ్ రైతులే మొట్టమొదటగా గ్రహించారు. పంజాబ్‌లోకి సైనిక దళాలను నాటి ప్రధాని ఇందిరాగాంధీ పాలనాయంత్రాంగం పంపించినప్పుడు అంటే 1980ల మొదట్లో పంజాబ్ సిక్కులు చివరిసారిగా కేంద్రంతో తలపడ్డారు. అప్పట్లో ఖలిస్తాన్ ఉద్యమానికి విస్తృత స్థాయిలో మద్దతు లేదు. కానీ ఇప్పుడు సిక్కు రైతులు న్యాయమైన పోరాటం చేస్తున్నారు కాబట్టి దేశవ్యాప్తంగా రైతులను సమీకరించడమే కాకుండా, వారి విశేష మద్దతును కూడా కూడగట్టగలిగారు. అందుకే రైతాంగ ఉద్యమంలో ముందుండి పోరాడిన హీరోలుగా వీరు భారతీయ చరిత్రలో స్థానం సంపాదించుకోనున్నారు. ఆరెస్సెస్, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కలిసి కంగనా రనౌత్ వంటి ప్రచారకుల దన్నుతో, పంజాబ్ సిక్కు రైతులను ఖలిస్తానీ ఉగ్రవాదులుగా చిత్రించడానికి ప్రయత్నించాయి. కానీ సిక్కు రైతాంగ యువత ఉన్నత విద్యను పొందడమేకాదు.. వారు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నందున హిందుత్వ సైన్యానికి సరైన సమాధానం ఇవ్వగలిగారు. ఆరెస్సెస్, బీజేపీలు నియంత్రణలో లేని తమ బలగాలను ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీరీలపై ప్రయోగించినట్లు, పంజాబ్ రైతులపై ప్రయోగిస్తే ఒక జాతిగా భారత్ ప్రమాదంలో పడుతుంది. పైగా దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోని రైతాంగం కంటే సిక్కు రైతులు మెరుగైన పోరాటం చేయగలరు. సైనికులు లేనిదే సరిహద్దుల్లో సైనికులు కూడా నిలబడలేరు. ఆరెస్సెస్, బీజేపీలు రైతు సైనికులను జాతీయవాదులుగా ఎన్నడూ గుర్తించలేదు పైగా దేశంలోని బడా వ్యాపార కుటుంబాలను మాత్రమే వారు నిజమైన జాతీయవాదులుగా ఆరాధిస్తున్నారు. సిక్కు రైతులు ఇలా ఇప్పుడు దుడ్డుకర్రలు ఎందుకు పట్టుకున్నారంటే తమ శ్రమను కాపాడుకోవడం కోసమే. సిక్కు మతంలో శ్రమించడానికి అపారమైన విలువ ఉంది. సాపేక్షికంగా చూస్తే మార్చి సమానమైన, గౌరవం కలిగిన సభ్యులుగా కలిపేసుకుంది. అయితే పంజాబ్‌లో దళిత సిక్కులు సామాజిక వివక్షను ఎదుర్కొనడం లేదని దీనర్థం కాదు. అయితే సిక్కు కమ్యూనిటీ హిందుత్వ వాదుల స్థాయి కులతత్వాన్ని కలిగిలేదు. అలాగే ఆ స్థాయిలో వీరు వర్ణధర్మాన్ని పాటించడంలేదు. దళిత సిక్కులకు ప్రపంచవ్యాప్తంగా తమవైన రవిదాసి గురుద్వారాలు ఉన్నాయి. పైగా దళిత సిక్కులు ఉన్నత విద్యావంతులై,

అదే సమయంలో తమ ఉద్యమాన్ని నీరుగార్చడానికి ముందుకొచ్చే రాజకీయ జిమ్మిక్కుల పట్ల కూడా పంజాబ్ రైతులు అప్రమత్తంగా ఉంటూ వచ్చారు. ఈ అప్రమత్తత, దృఢనిశ్చ యమే తమపై జరుగుతున్న దాడిని పంజాబ్ రైతులు తిప్పికొట్టగలిగేలా చేసింది. పైగా దేశవ్యాప్తంగా రైతులు వారి ఉద్యమంలో భాగమయ్యేలా కూడా చేసింది. మరొకవైపు బాలీవుడ్‌తో సహా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చిత్ర పరిశ్రమ కూడా న్యాయంకోసం పోరాడుతున్న రైతులకు మద్దతుగా నిలబడింది. రైతులు భారతదేశ ఆహార సైనికులు అని చిత్రసీమ ప్రముఖులు వర్ణించారు. ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్న రైతు సిక్కులలో కులతత్వం తక్కువగా ఉంటున్నందుకు తగిన మూలాలు ఇక్కడే ఉన్నాయి. సిక్కులలో మెజారిటీ ప్రజలు జాట్‌లు. చారిత్రకంగా వీరు శూద్ర వర్ణానికి చెందినవారు. ఐక్య పంజాబ్‌లో వీరు ద్విజుల చేతుల్లో నానా బాధలకు, అవమానాలకు గురయ్యారు. గురునానక్ సిక్కుమతం స్థాపిం చాక ఆయన, అనంతర సిక్కు గురువుల బోధనలను, శ్లోకాలను గురుగ్రంథ సాహిబ్ గ్రంథంలో పొందుపర్చారు. వర్ణ వ్యవస్థ నుంచి, శ్రమను అగౌరవపర్చడం నుంచి సిక్కు సమాజం విముక్తి పొందడానికి ఇది పునాది వేసింది. ఇది శూద్ర శ్రామికులలో ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చింది. వారి స్థాయిని సిక్కుమతంలో భాగంగా ఉంటూనే తమదైన స్వతంత్ర ఆధ్యాత్మిక, సామాజిక అస్తిత్వాన్ని కలిగి ఉన్నారు. సిక్కు మతాన్ని హిందూ మతంలో భాగంగా చిత్రించడానికి హిందుత్వవాదులు ప్రయత్నిస్తున్నప్పటికీ తమను హిందూమతంలో కలిపేసుకోవడంలో భాగంగా అలా చేస్తున్నారని సిక్కులు స్పష్టంగా గ్రహించారు కాబట్టి హిందుత్వ వాదుల ఆటలు చెల్లడం లేదు. పైగా గురుగ్రంథ సాహిబ్ గురించి తగుమాత్రం జ్ఞానం కలిగి వున్న ఏ సిక్కు అయినా సరే లింగ భేదంతో పనిలేకుండా గ్రంధి అయిపోతారు. ఇది హిందూయిజానికి భిన్నమైనది. సిక్కుమతంలో ఉన్న అలాంటి లింగపరమైన ఆధ్యాత్మిక తటస్థత, ఉత్పత్తి క్రమం, వ్యవసాయ ఉత్పత్తిలో వారి సామూహిక శ్రమ భాగస్వామ్యం, సామర్థ్యత వంటివి పంజాబ్‌ను భారతదేశ ధాన్యాగారంగా మార్చాయి. వ్యవసాయ ఉత్పత్తిలో కులరహిత, లింగ తటస్థతతో కూడిన ఇలాంటి భాగస్వామ్యాన్ని ఆరెస్సెస్, బీజేపీ ఎన్నడూ కోరుకోలేదు. పైగా వర్ణ ధర్మ పరంపరను కొనసాగించడంపై వీరు నొక్కి చెబుతూనే ఉంటారు. ప్రతి ఒక్కరూ గౌరవంగా పొలంలో పనిచేయడం అనే సామాజిక పునాదిలోనే పంజాబ్ వ్యవసాయ పురోగతికి మూలాలున్నాయి. ఇకపోతే గురుద్వారాలలో చేసే కరసేవ ఇప్పటికే అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. గురుద్వారాలు ప్రత్యేకించి అమృత్‌సర్ స్వర్ణ దేవాలయాన్ని సందర్శించే ఏ వ్యక్తికైనా అక్కడ ఉచిత భోజనం లభిస్తుంది. కులపరమైన సాంస్కృతిక అగౌరవం చూపకుండానే సంపన్నులు సైతం ఆలయాల్లో శ్రామిక సేవను సాగించే ఇలాంటి సంస్కృతి.. తామే నిజమైన హిందూ జాతీయవాదులుగా ప్రచారం చేసుకుంటూండే ఆరెస్సెస్?బీజేపీ అజెండాలో ఎన్నడూ లేదు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి నినాదాలను ఘనంగా ప్రచారం చేసుకుంటోంది కానీ, ఆధ్యాత్మిక?మత వ్యవస్థలో శ్రమ గౌరవాన్ని చొప్పించకుండా ఈ పదాలకు అర్థమే ఉండదు.

# హమ్ పాంచ్- సర్పంచ్!



భారతదేశ ప్రగతి, దేశ ఆర్థిక భాగస్వామ్యంలో 70 శాతం వాటాగల వ్యవసాయ పై ఆధారపడి ఉండేది. ఉత్పత్తిలేని సేవారంగ ప్రాబల్యం క్రమేపీ పెరుగుతుందనేది ప్రక్కనబెడితే, వ్యవసాయానికి మాత్రం నూరుశాతం మన పల్లెసీమలే పట్టుగొమ్మలు, ఆ పల్లె సీమల సమాహారమైన "గ్రామాలు"హో ప్రగతికి జీవనాడులు. అవే పల్లెలు ఏకత్వంతో తమ అవసరాలను తామే అవలీలగా తీర్చుకుంటూ, ప్రగతిబాట పయనించేవి ఒకనాడు.

అది నాణానికి ఒకవైపు మాత్రమే!

నేడు అదే నాణానికి రెండవ వైపు చూస్తే క్రమేణా మసకబారుతూ వస్తుంది. ఆ విశ్లేషణా సారాంశమే ఈ వ్యాసం.

పల్లెల్లో "రాజకీయ రారాజు" గా వెలిగే "సర్పంచ్" పాత్ర ఎంతో కీలకం!

చేతితో ఏపని చేయడానికైనా ఐదు వేళ్ళ ఎంత ముఖ్యమో, గ్రామాభి వృద్ధికి ఏ పని చేయాలన్నా సర్పంచ్ అంత ముఖ్యం. సర్పంచ్ అంటే ఒకహొ తలలాంటి వ్యక్తి మరియు ఐదుమంది సభ్యులు అని అర్థం. కాబట్టి, ఆదిలో గ్రామ బాగోగుల గురించి నిస్వార్థంగా పనిచేయడానికి స్థానికంగా గలహొ ఒక "ముఖ్యవ్యక్తి" మరియు అతనికి తోడుగా, ఐదుమంది సభ్యులతో గ్రామ ప్రజలందరూ వేసుకున్న కమిటీయే నేటి "గ్రామ పంచాయితీ" ఆవిర్భావానికి మూలం. అదే "హమ్ పాంచ్" అనే స్ఫూర్తికి ప్రతీక.

హిందీలోహొ ''గ్రావ్ ప్రధాన్'', "ముఖ్యా" గా పిలవబడే సర్పంచ్ ని మన తెలుగు రాష్ట్రాలలో గ్రామ "ప్రెసిడెంట్" గా పిలుసుకుంటాం. బ్రిటిష్ ఇండియాకి గవర్నర్ జనరల్ గావచ్చిన లార్ట్ రిప్పన్ అనే ఆయన 1882 సంవత్సరంలో మనదేశంలో "స్థానిక స్వపరిపాలన" మొట్టమొదటగా తీర్మానం ద్వారా ప్రవేశపెట్టి, దాన్ని బలోపేతం చేయడానికి అనేక సంస్కరణలు తీసుకు వచ్చాడు. అప్పటివరకు విదేశీ బానిసత్వంలో మ్రగ్గుతున్న గ్రామాలకు 'స్వపరిపాలన' అనే కాస్తంత ఊపిరిపోసిన ఘనత మాత్రం ఆ విదేశీయునిదే! మదుకే ఆయన్ను "స్థానిక స్వపరిపాలనా పితామహుడు" అని అంటారు. తదుపరి కాలంలో గాంధీ గారి స్ఫూర్తితో మనకు స్వాతంత్ర్యం వచ్చిన పిదప,1992 నాటి 73 మరియు 74 వ రాజ్యాంగ సవరణల వల్ల మరిన్ని సంస్కరణలు చోటుచేసుకొని, మనం "పంచాయితీ రాజ్ చట్టం" ద్వారా చేసుకుంటూ వస్తున్న మార్పులతో ఇప్పుడున్న పంచాయితీ వ్యవస్థ అమలౌతూ ఉంది. గ్రామాలలో క్రమం తప్పకుండా పంచాయితీలకు ఎలక్షన్లు, మూడోవంతు సీట్లు స్త్రీలకు రిజర్వ్ చేయడం, ఆర్థిక పరిపుష్టి, స్వయంపాలనలో అధిక స్వేఛ్ఛహొ వంటివన్నీ అందులో భాగమే!

ప్రతిదినం తెల్లవారితే గ్రామంలో ప్రజలందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకొంటూ ఒకే కుటుంబంలోని సభ్యులల్లే కలిసిమెలిసి బ్రతకాల్సిన స్థానిక అవసరం ఎంతో ఉంది. అలాంటి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఒక బృహత్తర ఆశయానికి అనుగుణంగా, గ్రామ పంచాయితీ ఎన్నికలలో పార్టీలు ఉండకూడదని మన రాజ్యాంగ ప్రధాతలు గొప్ప నిర్ణయంహొ తీసుకున్నారు. అందుకే గ్రామ పంచాయితీకి జరిగే సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఎన్నిక,హొ రాజకీయ పార్టీల కతీతంగా ఏ జాతీయ లేదా ప్రాంతీయ పార్టీల గుర్తులు లేకుండా జరుగుతాయి. ప్రధాన రాజకీయ పార్టీల గుర్తులేవీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు కేటాయింపబడవు.

ఒకప్పటి పల్లె ప్రగతి, రైతు పరిపుష్టి నేడు క్రమేణా కనుమరుగౌతున్నాయి. ఎంతకష్టపడ్డా, సాధారణ కమతం లాభాల పట్టాలెక్కడంలేదు. ఉన్న భూమి, తెలిసిన సేద్యం కనుక, ఓ ప్రక్క నష్టాలలో కూరుకుపోతున్నా, ఆ కమతంలోనే కునారిల్లుతున్నాడు పల్లెరైతు!

చరమాంకంలో వడ్డీ వ్యాపారుల మరియు మిల్లర్ల కబంధ హస్తాలనుండి విడివడలేక, ఏటికి ఏడు పెరిగిపోతున్న అప్పుల బాధ తాళలేక, ప్రభుత్వ ప్రకటనల ఎండమావుల్లో నీరుతాగుతూ సేదతీరుతున్నాననుకొని పురుగుమందు డబ్బాను ఆసరాగా చేసేసుకొంటున్నాడు. ఇలా కమ్ముకొస్తున్న వ్యవసాయ సంక్షోభం ఒక ప్రక్క పల్లె ప్రగతిని ఉక్కిరిబిక్కిరి చేసేస్తుంటే, మరోప్రక్క, ఎప్పటినుండో కల్మషంలేని పల్లెజీవుల మధ్య నేటి రాజకీయ వికృతక్రీడ పుణ్యమా అని వర్గ వైషమ్యాలు, కక్షలు కార్పణ్యాలు పెచ్చుమీరిపోతున్నాయి. రాజకీయ పార్టీలు మరియు వారి అనుయాయులు చాపక్రిందనీరులా ప్రతి ఇంటికే కాదు, అన్నదమ్ముల మధ్య, భార్యా భర్తలమధ్యకు సైతం దూరిపోయి మరీ వికటాట్టహాసం చేస్తూ, పార్టీల రహితంగా విరాజిల్లవలసిన పల్లెస్ఫూర్తిని కేవలం కొద్దిమంది స్వార్థానికి బలిచేస్తూ, రాజకీయ పార్టీల అండతో తూట్లుపొడుస్తున్నారు. ప్రగతిస్ఫూర్తి మటుమాయమైంది. అన్నదమ్ముల్లా మెలిగే ప్రజా సమూహాల మధ్య చిచ్చులు పేట్రేగిపోతున్నాయి. గ్రామ ప్రజలు కులాలవారీగాను, మతాలవారీగాను విడిపోతున్నారు. అది చాలదన్నట్లు ఒకే కులంలో లేదా మతాల సమూహాలలో చీలికలు తీసుకొస్తున్నారు. రాజకీయ వ్యాపార ధోరణి బలంగా నాటుకుపోయి, అభివృద్ధిని అటకెక్కించేస్తున్నారు.హొ ఇదే నేటి పల్లెసీమల ముఖచిత్రం. అందుకే ఇక్కడ సహకారం,సంఘీభావం సామరస్యం అనే మొక్కలు నాటాల్సిన ఆవస్యకత ఎంతోఉంది.

ఇంతటి క్లిష్టపరిస్థితులలో ఉన్న గ్రామ పంచాయితీలకు, నేడు ఒక తెలుగు రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ లో రాజ్యాంగ సంస్థల ఘర్షణల బారినపడి,హొ బాలారిష్టాలు దాటుకొని ఎన్నికలు జరగబోతున్నాయి. త్వరలోనే తెలంగాణా రాష్ట్రంలోనూ ఈ ఎన్నికల నగరా మ్రోగనుంది.హొ అందరిచూపు గ్రామానికి ఎంతో కీలకమైన సర్పంచ్ పదవిమీదే!

అలాగే ఈ దేశంలో విధానపరంగా గ్రామ మౌలిక అవసరాలలో అవసరమైన ధనాన్ని చెక్కు ద్వారా తీసి ఖర్చుపెట్టే అధికారం ఉన్న ఏకైక పదవి సర్పంచ్ పదవి. భారత ప్రధాని పదవికి కూడా ఆ అధికారం లేదంటే అతిశయోక్తికాదు. అలాగే ప్రజాసేవలో ఉన్న ఏ నాయకునికీ లేనంత బాధ్యత సర్పంచ్ పదవి మీద ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే మన ఇంటిలో మన దైనందిన అవసరాలు లాంటివే గ్రామం మొత్తానికి ఉండే అవసరాలు కూడా! అలాంటి అవసరాలన్నీ తన టీము ద్వారా చూసుకొనే ఏకైక వ్యక్తి సర్పంచ్.

ఉదయాన్నే వీదుల్లో చెత్తను ఎత్తే క్రమం నుండి, వీధిలైట్లు, త్రాగునీరు, అంతర్గత వీధుల డ్రెయన్లు, రోడ్లు వేయడం, నిర్వహించడం, బాగుచేయడం,హొ చెరువులు బాగుచేయడం, కూలీలకు అవసరమైన పని కల్పించడం, ప్రాథమిక విద్య , వ్యవసాయ, పశు సంపద, పాల ఉత్పత్తులు పెంచే చర్యలు తీసుకోవడం, అంటువ్యాధులు ప్రభలకుండా ప్రజారోగ్య జాగ్రత్తలు తీసుకోవడం, శాంతిభద్రతలకు దోహదపడే సుహృద్భావ చర్యలు తీసుకోవడం వంటి అనేక విధులను సర్పంచ్ నిర్వర్తించవలసి ఉంటుంది.

ఐతే వీటన్నిటికి కావలసిన పంచాయితీ ధనాన్ని సమీకరించుకోవడం, విజ్ఞతతో ఖర్చుచేయడంలో ఒక ఆర్థిక వేత్తలా సర్పంచ్ మెళుకువలు కలిగి ఉండాలి. అలాగే ప్రభుత్వాల నుండి అధిక గ్రాంట్లను రాబట్టడంలోనూ, పంచాయితీ తన స్వంత వనరులను పెంచుకోవడంలోనూ, సర్పంచ్ తన నేర్పరితనం ప్రదర్శించాలి. పంచాయితీ పరిధిలోని అన్ని ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడటమేకాక, అందులో ఫలసాయం తీసి పంచాయితీకి ఆర్థిక పరిపుష్టి కలిగించాలి.హొ ఇంకా, గ్రామ ప్రజలను అత్యవసరాలలో సమాయత్త పరచడం, సమన్వయం పరచడంలోనూ ఒక ఈవెంట్ మేనేజరులా ఉత్సాహంతో పనిచేయాలి.

ఇదంతా ఇక ఎత్తైతే, నేడు పంచాయితీ పరిధిలో గల వలంటీర్లు, వివిధ శాఖలకు చెందిన షుమారు 50 మంది వరకు గల ప్రభుత్వ ఉద్యోగులను సక్రమంగా సమన్వయపరచి గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయించడం ఒక ఎత్తు! వారందరినీ సమన్వయపరచి గ్రామాభి వృద్ధికి బాటలు వేయాలంటే, వారితో మరియు ప్రభుత్వం తోనూ కలిసి పయనించాలి. అందుకు తగ్గ ఆత్మ నిర్భరత, ధైర్యం, చదువు తోబాటు తన సమయాన్ని కూడా వెచ్చించగలగాలి.

ఈపనంతా నిస్వార్థంగా చేయగల సమర్థులగురించి నేడు కాగడే వేసి వెతకాల్సిన పరిస్థితి. ఐతే అక్కడక్కడా నిజమైన ప్రజాస్వామ్యం ఇంకా కొనూపిరితో ఉంది అని అనడానికా అన్నట్లు- అనిపించేలా కొందరు నిస్వార్థ సర్పంచ్ అభ్యర్థులు ఉన్నారనేది మనకు మిగిలిఉన్న ఒక ఊరట. అలాంటి వారు ఊరుబాగకోసం తమ ఎకరాల ఆస్తులను నాడు వెచ్చిస్తే, నేడు కొందరు, వారి ఆస్తుల అక్రమ సంపాదనకోసం కోసం ఊరినే వెచ్చిస్తున్నారు. ఒకనాడు ఊరంతా వెళ్ళి అలాంటి మంచి వ్యక్తిని సర్పంచ్ అబ్యర్థిగా ఉండమని బ్రతిమలాడుకొనే పరిస్థితి ఉండేది. కాని నేడు అభ్యర్థులే ఎక్కువై ఇంటింటికీ వాళ్ళే స్వయంగా వెళ్ళి అడుక్కొనే పరిస్థితి దాపురించింది. స్వార్థం పెరిగిపోయి, తమ స్వంత లాభంకొరకు ఆశించిన ముడుపులు అందలేదనే సాకుతో ఏకంగా గ్రామాభివృద్ధినే ఫణంగా పెట్టే ప్రబుద్ధులు తయారౌతున్నారు. గత టెర్మ్ లో ఇలానే ఒక పంచాతితీకి అర్హత ఉన్న కోట్ల రూపాయల నిధులను ఆ విధంగా ఫణంగా పెట్టిన దృష్టాంతాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఎవరెటుపోయినా, ఊరు గాలికి పోయినా నా ఇగో చల్లారాలనే దుర్మార్గులు, ఫాక్షన్ సినిమాల పుణ్యమా అని, ఆ పదవుల్లోకి పుట్టుకొస్తున్నారు. అర్హులైనా సరే, తస్మదీయులైతే మాత్రం అధఃపాతాళానికి తొక్కేనస్తూ, అనర్హులైనాగాని అస్మదీయులైతే చాలు అందలమెక్కించేస్తూ, పంచాయితీ అంటే పార్టీరహిత పాలన అనే ఇంగిత జ్ఞానంలేకుండా నిర్లజ్జగా రెండుచేతులా ఆర్జిస్తున్న ప్రబుద్ధులకు నేడు లోటులేదు. దీనంతటికి ప్రజల నిర్లిప్తత కూడా ఒక ప్రధాన కారణం. ఎలా అంటే, ఎలక్షన్ వరకు ఏ ప్రజా సమూహాలైతే వీరావేశాలు ప్రదర్శించారో, అదే ప్రజలు, ఎలక్షన్ ముగిసిన మరునాటి నుండే పంచాయితీ మొగం చూడడం మనేస్తున్నారు. అదే అదనుగా సర్పంచ్ ఒక నియంతలా తన ఇష్టా రాజ్యపాలన సాగించడం పరిపాటై పోతూ ఉంది. అలా కాకూడదు, కారాదు, తేడా ఉన్న చోటల్లా ప్రజలలో కనీసం కొందరైనా చైతన్యవంతులు, పంచాయితీలో ఏం జరుగుతుందో అని ఒక కన్నేసి ఉంచాలి. ఇక ఈ మధ్య 'ఏకగ్రీవం' అనే ప్రక్రియకు మరింత ప్రాచుర్యం సంతరించుకొంది. చదువు, చైతన్యం లేని కాలంలో అది అందంగా జరిగిపోయేదేమో. కాని నేడు, గ్రామంలో ఉండే వెయ్యి నుండి ఐదువేల ఓటర్లు ఒకే మాటమీదకు రావడం ఈ రోజుల్లో అంత సులువుకాదు. పైన పేర్కొన్న వర్గ వైషమ్యాలు పేరుకుపోయిన నేపథ్యంలో అది మరీ దుర్లభం. కాని డబ్బు అనే మంత్రదండంతో ఎన్ ఆర్ ఐ లు సహితం పల్లెసపదను దోచుకోవడానికా అన్నట్లు డబ్బుసంచుల ఎరలతో దిగిపోతున్నారు. ఐనా ఇక వేళ ఏకగ్రీవం జరిగిందంటే, ఆ ఊరు మరీ చిన్నదైనా అయ్యుండాలి, లేదా బెదిరింపుల పర్వం, డబ్బుల ప్రవాహం మైనా జరిగుండాలి. అంతకూ లేదంటే ఒక వర్గం మరీ ఉత్సాహంగా ఉండి, మెజారిటీ ప్రజలు అణచివేతకు లేదా నిర్లిప్తతకు లోనై ఉండి ఉండాలి. అపుడు ఆ వర్గాలను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకురావడంలో ప్రభుత్వాలు విఫలమైనట్లు. ఇక చివరి ప్రయత్నంగా, అసంబద్ధ రిజర్వేషన్ ప్రక్రియ జరిగి, అబ్యర్థుల లేమికి దారితీసి ఉండాలి. అంతే తప్ప, నూటికి తొంభైతొమ్మిది పాళ్ళు పై కారణాల లేమికి ఆస్కారముండదు. కాదూకూడదు స్వశ్ఛందంగా జరిగిందే అని అనుకోవాలంటే- ఆ ఊరి ప్రజలందరూ సదువు సంధ్యలతో విరాజిల్లి, ఎలక్షన్ అక్కరలేదు అనే పరిపక్వ దశకు చేరిన శాంతికాముకులై ఉండి ఉండాలి. దీనికి ఆస్కారంలేదు, ఎందుకంటే 60 నుండి 70 శాతం మాత్రమే అక్షరాస్యత ఉన్న మన పల్లెల్లో అది నేటికి అందని ద్రాక్షే! అందుకే ప్రజాస్వామ్యంలో పోటీ అనేది చైతన్యానికి ప్రతీక. స్తబ్దత తిరోగమనానికి ప్రతీక. సాధ్యమైనంత ఎక్కువ మంది పోటీపడితే అది పారదర్శకతకు, అధిక జవాబుదారీ తనానికి దారితీసి ప్రగతికి బాటవేస్తుంది. అలాకాదని మనీ, మాఫియాల ప్రభావంతో లొంగదీత ఏకగ్రీవాలు జరిగితే అది పల్లెప్రగతినే కాదు, ప్రశాంతతను సైతం కాటేసినట్లే! చదువుకేని వ్యక్తి వింత మృగం అన్నారు పెద్దలు. అందుకే సర్పంచ్ అబ్యర్థికి కనీసం డిగ్రీని అర్హతగాహొ నిర్ణయించాలి. కనీసం చదువనే జ్ఞాననేత్రం- అజ్ఞానం, అహంకారం, ఆశ్రిత పక్షపాతం వంటి బుుగ్మతలను కొంతైనా దూరం పెట్టగలదని నమ్మకం.

అపుడైనా గ్రామహొ పాలన కొంతైనా గాడిలోపడి సక్రమంగా సాగుతుంది. ఈ పంచాయితీ ఎలక్షన్ వేళ ప్రతి గ్రామప్రజలు తమ సర్పంచ్ అబ్యర్థిని ఎన్నుకొనేక్రమంలో, గ్రామంలో మంచి అబ్యర్థిని బలపరచి, విజ్ఞతతో, పై విశ్లేషణను తులనాత్మకంగా పరిశీలించి, సక్రమమైన అబ్యర్థిని ఎన్నుకొనే చైతన్యం రావాలనేదే మనందరి సత్సంకల్పం కావాలని ఆకాక్ష!

**పొలమూరి ప్రసాదరావు**
**9440147978**
**సామాజిక, పర్యావరణ మరియు సాంకేతిక విషయ నిపుణుడు**

## ఒక్క క్షణం

ఒక్క క్షణం ఒక్క క్షణం
మెరుపు మెరుయుటకు ఒక్క క్షణం
మేఘం ఉరుముటకు ఒక్క క్షణం
పిడుగు పడుటకు ఒక్క క్షణం
చినుకు రాలుటకు ఒక్క క్షణం
ప్రేమ పుట్టుటకు ఒక్క క్షణం
ప్రేమ పొందుటకు ఒక్క క్షణం
పరువు తీయుటకు ఒక్క క్షణం
పరువు పొందుటకు ఒక్క క్షణం
పండు రాలుటకు ఒక్క క్షణం
మంచికై ఆలోచించు ఒక్క క్షణం
మార్పుకై ఆలోచించు ఒక్క క్షణం
ఆవేశాన్ని అణచి వెయ్యి ఒక్క క్షణం
ఆలోచించి మాట్లాడు ఒక్క క్షణం
మెప్పు పొందుటకు ఒక్క క్షణం
మాయ చేయుటకు ఒక్క క్షణం
చిచ్చు రేపుటకు చాలు ఒక్క క్షణం
నిజం గెలుచుటకు చాలు ఒక్క క్షణం
క్షణం క్షణం అనుక్షణం ప్రతి క్షణం
ఏదైనా సాధించును ఆ ఒక్క క్షణం

**రచన:యం.తారాసింగ్,**
**జిల్లా:నాగర్ కర్నూల్ .**

## రాజుపాలెంలో సామాన్యుడికి మట్టి దొరకడం కష్టమేనా?

- మట్టి కోసం లక్షల రూపాయలు పోగొట్టుకోవాల్సి దేనా
- అనుమతులు కార్యాలయాలకు తప్ప సామాన్యుడు కి ఇవ్వరా



**రాజుపాలెం, ప్రజాపాలన :** రాజుపాలెం మండల పరిధిలో బంగారం వెండి దొరుకుతుందేమో కానీ మట్టి మాత్రం దొరకదు. ప్రయత్నం చేశావో లక్షల పోగొట్టుకోవాలి. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలన్నా మరుగు దొడ్డి నిర్మించుకోవాలన్న మరి నూతనంగా ఏది నిర్మించాలన్న మట్టి కావాలి. మట్టి కావాలంటే అనుమతులు కావాలి అనుమతుల కోసం ఎవరిని అడగాలి. ఇది రాజుపాలెం మండలం లో మట్టి కోసం ఒక సామాన్యుడి బాధ వేద ఘోష. ప్రభుత్వ కార్యాలయాలకు అధికారులు మాత్రం మట్టి తోలు కోవచ్చు వాళ్లకు అన్ని అనుమతులు ఉంటాయి కానీ సామాన్యులకు మాత్రం ఏ అనుమతి ఉండదు. సరే నాలుగు ట్రాక్టర్ లు అని ప్రయత్నం చేశాడా లక్షలు పోగొట్టు కోవాలిసిందే. ప్రభుత్వ పథకాలకు ప్రతి పథకానికి మట్టి దొరుకుతుంది కానీ సామాన్యుడికి మాత్రం మట్టి అందని ద్రాక్షలా మిగిలిపోతుంది. మట్టి విషయంలో ప్రభుత్వానికి కానీ అధికారులు కానీ పట్టదా అని మండల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సామాన్యుడికి మట్టి దొరకాలని ఆశిద్దాం.

## దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి : యుటిఎఫ్



**గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికీ,50 సంవత్సరాలు పైబడిన వారికీ త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(ఏపీ యుటిఎఫ్) పక్షాన యు.చంద్రపాల్,లింగన్న గార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం యుటిఎఫ్ మండల సహా అధ్యక్షుడు:రామన్ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ గారికీ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ క్రింది అంశాలపైన ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని మండల రెవెన్యూ అధికారి గారిని కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. 55 సంవత్సరాలు పైబడిన వారికి, గర్భిణీ మహిళలకు, గుండె జబ్బులు గల వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు, చిన్న పిల్లలున్న తల్లులకు, డయాలసిస్ చేయించుకుంటున్న వారికి, క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్న వారికి, ఆర్థోపెడిక్ హ్యాండీక్యాప్డ్ వారికి, పెరాలసిస్ తో ఇబ్బంది పడుతున్న వారికి, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి, ప్రత్యామ్నాయంగా విధులు నిర్వహించే వ్యక్తిని చూపించినప్పుడు అటువంటి వారికి కూడా మినహాయింపు ఇవ్వాలని ఎంపీడీఓ(ఆర్ఓ) గారిని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అవకాశం ఉంటే ఖచ్చితంగా మినహాయింపు ఇచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు యస్.నరసింహులు,కార్యదర్శి:జిక్రియా మరియు సలోమీ, శాంతిభాయ్, రామన్, రామచంద్ర, లింగన్న పాల్గొన్నారు.

## సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్



**సత్తనపల్లి, ప్రజా పాలన :** సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు జరిగిన ప్రెస్‌మీట్‌లో నియోజకవర్గ ఇంచార్జీ చుక్క చంద్రపాల్ గారు మాట్లాడాతు రేపు జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటి చేయటానికి సిద్దంగా ఉన్నామని ముఖ్యంగా యువతకు అవకాశం ఇస్తామని, కాబట్టి యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ పట్ల ఆసక్తి ఉన్నవారు వెంటనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. పట్టణ అధ్యక్షులు జ్ఞాన్ రాజ్ పాల్ గారు మాట్లాడుతు ప్రజాస్వామ్య దేశంలో ఎవరైన పోటి చేయవచ్చని,ఎవరు కూడా తమ ఓటు అమ్ముకోవద్దని , ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జాని ఖాజావలి మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి జెండా ఊపింది రాహుల్ గాంధీ అని ఆయన నాయకత్వం ఈ దేశానికి చాలా అవసరమని అన్నారు. చాన్ బాషా గారు మాట్లాడుతు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఎన్నో ఉద్యమాలు చేసి ఇందిరమ్మ పుణ్యాన విశాఖ స్టీల్ ప్లాంటు సాధించుకున్నామని అలాంటి ప్లాంట్ ను ప్రభుత్వం అక్రమంగా అమ్మాలని చూస్తుందని దీన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని అన్నారు. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య, కోటిస్వామి,మిక్కిలి నాగేశ్వరరావు, సేవాదళ్ మోహనరావు పాల్గొన్నారు.

# పెన్షన్ మూడువేల రూపాయలు ఇస్తామని చెప్పి మూడు వందలు కూడా పెంచలేదు

మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య



**చందర్లపాడు, ఫిబ్రవరి 6 ప్రజా పాలన :** స్థానిక సంస్థల ఎ న్నికల్లో భాగంగా చందర్ల పాడు మండలం లోని మునగాలపల్లి, తోటరావుల పాడు, చింతలపాడు గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూవైసీపీ పార్టీకి ఓట్లు వేయకపోతే మీకు రేషన్ కట్ చేస్తాము పెంక్షన్ ఇవ్వము, రైతు భరోసా రాదు అమ్మఒడి ఇ వ్వము అని ప్రజలను బెదిరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదేవిధం గా ప్రజలను భయభ్రాంతు లకు గురి చేస్తున్నారన్నారు. మీరు ఎంత భయపెట్టినా ప్రజల ఓట్లు వేయరుతెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రోడ్లు, వీధిలైట్లు, డ్రైన్లు, డొంక రోడ్లు పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకున్నాము తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాములో పెన్షన్ రెండు వందల నుంచి రెండు వేల రూ చేసాము తెలుగు దేశం పార్టీకి పెద్ద ఎత్తున స్పం దన వస్తుంది తెదేపా పార్టీ బలపరిచిన అభ్యర్థులు పెద్ద ఎత్తున గెలవబోతున్నారన్నారు. ఈ ప్రచారకార్యక్రమంలో తెదేపా శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన




–ఆర్. కె. దుర్గ పద్మజ

**నరసరావుపేట, ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా వివిధ ఆటో పాయింట్స్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన మరియు నూతన మోటారు వాహనాల చట్టం గురించి తెలిపాము అని గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ అఫిషియో సభ్యులు మరియు ప్రెసిడెంట్ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ తెలిపారు. ఈ సందర్భంగా దుర్గ పద్మజ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి అని, ఓవర్లోడు తో వాహనాలు నడుపరాదుఅని ఆటో డ్రైవర్ల కు తెలిపారు. వేగంగా కూడా వాహనాలు నడుపరాదు అని పేర్కొన్నారు. అనంతరం రోడ్డు సిగ్నల్స్ చార్టు అందజేసి ముప్పై రెండో జాతీయ రహదారి భద్రతా నినాద్ సడక్ సురక్షా జీవన్ రక్షా గురించి తెలిపాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ. సభ్యులు బాషా , కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు



**గుంటూరు, ప్రజాపాలన :** గుంటూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వివేక్ యాదవ్ ను నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కలెక్టరేట్ లో వివేక్ యాదవ్ ను కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయనకు వివరించారు.

## సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

అడిషనల్ ఎస్ పి ఎస్ వి డి ప్రసాద్



**కారంపూడి, ప్రజాపాలన :** గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో రాజకీయ పార్టీ నాయకులు అలజడులు సృష్టిస్తే సహించేది లేదని జిల్లా అడిషనల్ ఎస్పి ఎస్ వి డి ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని పోలింగ్ కేంద్రాలు, నేటినుండి ప్రారంభమైన నామినేషన్ సెంటర్ల ను పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆయన ఎస్ ఐ రవి కృష్ణ ను ఆదేశించారు.నామినేషన్లు సందర్భంగా రాజకీయ పార్టీ నాయకులు ప్రదర్శనలు నిర్వహించిన పార్టీ జెండాలను తీసుకువచ్చిన ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. నామినేషన్లకు వచ్చే వారు తగిన పత్రాలు తీసుకుని నామినేషన్ కేంద్రాలకు రావాలని ఆయన కోరారు. ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల్లో గొడవలు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎస్సై రవికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



**సత్తనపల్లి, ప్రజా పాలన :** డాక్టర్ కోడెల శివ ప్రసాద్‌కి ఇష్టమైన ప్రదేశాలు రెండు అందులో ఒకటి ఇండో అమెరికన్ బసవతారక కాన్సర్ హాస్పిటల్ రెండవది కోటప్పకొండ. మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో తనకెంతో ఇష్టమైన ప్రదేశంలో ప్రతి శనివారం కోడెల వారం గా మార్చి బసవతారక క్యాన్సర్ హాస్పిటల్లో అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మంది పేదలకు వృద్ధులకు అందరికీ భోజనం ఏర్పాటు చేస్తున్న డాక్టర్ కోడెల శివరాం సతీమణి పద్మ ప్రియ. ఇలా చేయడం కోడెల అభిమానులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. అన్నీ దానాలలో అన్నదానం గొప్పదని డాక్టర్ కోడెల శివప్రసాద్ ఆశయాలతో ముందుకు సాగాలని ఇంతకుమించి ఇంకా ఎక్కువ మీరు సేవ చేయాలని కోడెల అభిమానులు కోరుకుంటున్నారు.

## మానవత్వం చాటుకున్న పట్టభద్రుల సంఘం



**వేటపాలెం, ప్రజాపాలన:** కోవిడ్–19 సమయంలో సుమారు రెండు నెలల పాటు గ్రామంలో చాలా మందికి ఉచిత భోజన సౌకర్యం కల్పించిన భార్యాభర్తలను శుక్రవారం రాత్రి పట్టభద్రుల సంఘం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. కరోన సమయంలో పలు రకాల వంటలతో ఉచిత భోజన సౌకర్యం కల్పించిన వారి సేవలకు మెచ్చి సమావేశంలో వారిని ఆహ్వానించి వారికి సముచితమైన రీతిలో నూతన వస్త్రములుతో సత్కరించటం జరిగినదన్నారు. కోవిడ్–19 తీవ్రత తగ్గినా, జాగ్రత్తలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకొంటూ దాన్ని ఎదుర్కోవాలని ఆరోగ్య నిపుణుల సూచనలు పాటించాలన్నారు. లాక్ డౌన్ సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, వారికి పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో అనేక సామజిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేసుకున్నారు. వస్తు రూపంలో, ధనరూపంలో సహాయ సహకారాన్ని అందించిన వారందరికి పేరుపేరున పట్టభద్రుల సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపినారు. అనంతరం సేవక్ లక్ష్మీ మాట్లాడుతూ భగవంతుడు ఇచ్చిన అవకాశంగా భావించి, భగవంతుడే పట్టభద్రుల సంఘం రూపంలో అడిగినవారు అనే తృప్తి తో సేవచేసినాము అని చెపుతూ, తన భర్త అయిన సేవక్ సుబ్రహ్మణ్యం సహకారాన్ని తెలిపారు. కూరగాయలకు మార్కెట్ కు వెళితే సేవా విధానాన్ని తెలుసుకొని మేము సయితం సహకారాన్ని అందిస్తాము అని చెప్పగానే, ఆ విషయాన్ని సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు తెలపగా, వారు వెంటనే సహకరించేవారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల రెవెన్యూ అధికారి పేర్ల వీరభద్రరావు, సంఘ కార్యదర్శి గోలి బాలప్రసాద మూర్తి, ఉపాధ్యక్షులు బుర్రా సాంబ శివరావు, కరణం మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల్లో సుదీర్ఘ కాలంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వారిని ఇక్కడనుంచి సాగనంపండి

సత్తెనపల్లి పట్టణ బీజేపీ నేతలు



**సత్తనపల్లి, ప్రజాపాలన :** సత్తెనపల్లి పట్టణ బీజేపీ ఆఫీసు అయిన తాడువాయి రాములు భవన్‌లో పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ప్రెస్ నోట్ విడుదల చేశారు. ప్రధాన అంశం సత్తెనపల్లి పట్టణంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిబంధనలకు విరుద్ధంగా అనేక సంవత్సరాలనుంచి ,అదే శాఖలో సుదీర్ఘ కాలంగా ఉండటం వలన అనేక అవకతవకలకు నిలయంగా ఉండటమేగాక ,కొన్ని శాఖల్లోచిన్న ఉద్యోగులు అధికారులను సైతం శాసించే స్థాయిలో కొన్ని శాఖల్లో జరగటానికి ప్రధాన కారణం చాలా కాలంగా బదిలీలు లేకపోవటం ప్రధాన కారణం, మరికొన్ని శాఖల్లో ,నేరాలు,అవినీతి కార్యకలాపాలు చేసే వారితో పరోక్షంగా సంబంధాలు ఉండటం వలన నేరాలు అదుపుచేసే పరిస్థితి లేదు, కావున ఉన్నత అధికారులు పై సమస్యలను విచారించి తక్షణమే బదిలీలు చెయ్యాలి అని పట్టణ బీజేపీ శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ నరసరావుపేట పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శంకరరావు, బొడాల సీతాదేవిలు,బీజేపీ సత్తెనపల్లి రూరల్ మండలం మాజీ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, బీజేపీ సీనియర్ నాయకులు పులిపాటి శ్రీరామమూర్తి, చందోలు వెంకట మల్లికార్జునరావు, ఎస్.ఎమ్.ఏ గఫూర్, పెరిపోగు విక్టర్, ధమ్మాలపాటి వెంకటేశ్వర్లు, బీజేపీ యువజన నాయకులు శ్రీ చలువాది హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా విజయం తమదే : మోదుగుల వేణుగో పాల్ రెడ్డి



**వీరులపాడు, ఫిబ్రవరి 6 ప్రజాపా లన :** వీరులపాడు మండలం పెద్దాపురంలో మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మీడియా సమావే శంలో మాట్లాడుతూ పం చాయతీ ఎన్నికల్లో విజయం తమదేనని తెలుగు దేశం పార్టీ ఎన్ని కుయుక్తు లు పన్నినా విజయం తమదేన ని ధీమా వ్యక్తం చేశారు రానున్న ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల్లో కూడా వైకాపా భారీ స్థానాలు గెలుచుకుం టుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయాలని ఈసీ ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని ఒక ప్రజా ప్రతినిధిని , జిల్లా ఇన్చార్జి ని ఏ విధంగా హౌస్ అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. కేవలం ఒక పార్టీ కొమ్ముకాసే విధంగా ఈసీ చర్యలు ఉన్నాయని ఎద్దేవా చేశారు.

# పోర్టు డీల్‌కు లంక రాం..రాం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి6, (ప్రజాపాలన) :** భారత్, జపాన్‌లతో చేసుకున్న ఒప్పందాన్ని తోసిరాజని కొలంబో ఓడరేవు తూర్పు టెర్మినల్ నూటికి నూరు శాతం ప్రభుత్వ యాజమాన్యంలోని శ్రీలంక పోర్టు అధారిటీ నిర్వహణలో నడుస్తుందని శ్రీలంక కేబినెట్ మంగళవారం సంచలనాత్మకమైన మినిట్స్‌ని విడుదల చేసింది. అంటే గతంలో భారత్, జపాన్‌లతో పోర్టు అభివృద్ధి ఒప్పందాన్ని శ్రీలంక తనకు తానుగా రద్దు చేసుకుంటున్నట్లే అని స్పష్టమైంది. ఈ సంచలన పరిణామం పట్ల భారత్ స్పందిస్తూ గతంలో ప్రభుత్వ స్థాయిలో చేసుకున్న ఒప్పందానికి శ్రీలంక కట్టుబడాలని కోరింది. గతంలో ఈ పోర్టును 49 శాతం వాటాతో భారత్, జపాన్ నిర్మించి నిర్వహిస్తాయని శ్రీలంక ప్రభుత్వం పేర్కొంది. కానీ మంగళవారం శ్రీలంక మంత్రివర్గం సమావేశమై కొలంబో తూర్పు టెర్మినల్ నూటికి నూరుపాళ్లు శ్రీలంక పోర్ట్ అథారిటీ యాజమాన్యంలోనే ఉంటుందని తీర్మానిస్తూ మినిట్స్ వెల్లడించటం షాక్ కలిగించింది. తూర్పు టెర్మినల్ కాకుండా పశ్చిమ టెర్మినల్‌ను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం కింద భారత్, జపాన్ అభివృద్ధి చేయాలని ఆహ్వానిస్తున్నట్లు మంత్రివర్గ భేటీ మినిట్స్ పేర్కొంది. కొలంబో ఓడరేవు తూర్పు టెర్మినల్ అభివృద్ధి, నిర్వహణపై 2019లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని శ్రీలంక బలపర్చాలని కోరుతూ భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గత నెలలో శ్రీలంక సందర్శించారు. ఈ ఒప్పందంలో భారత్‌కి చెందిన అదానీ గ్రూప్, జపాన్ భాగస్వామ్యం పంచుకున్నాయి. కాని జైశంకర్ లంక ప్రయాణం ముగిసి నెలరోజులు కాకముందే శ్రీలంక ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని తోసిరాజనడం గమనార్హం. శ్రీలంక ప్రభుత్వం ఈ రేవు నిర్మాణంపై గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలంటూ ఇటీవలి గతంలో అనేకసార్లు ఆ దేశ నాయకత్వంతో చర్చలు జరిపినట్లు శ్రీలంకలో భారత రాయబార కార్యాలయం ప్రతినిధి చెప్పారు. కొలంబో ఓడరేవు తూర్పు టెర్మినల్ అభివృద్ధి ప్రాజెక్టును విదేశీ మదుపుదారులతో కలిసి అమలు చేయడంపై మూడు నెలల క్రితమే శ్రీలంక కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయానికి కట్టుబడి ప్రాజెక్టును కొనసాగించాలని భారత్, జపాన్ అభిప్రాయం వ్యక్తం చేశాయి. అయితే తాజా పరిణామంపై అదానీ గ్రూప్, జపనీస్ రాయబార కార్యాలయం, శ్రీలంక అధ్యక్షుడు గొట్టభయ రాజపక్ష తమ స్పందనలను తెలపడానికి ముందుకు రాలేదు. దక్షిణాసియాపై పట్టు సాధించడానికి సాంప్రదాయికంగా ప్రత్యర్థి దేశాలైన భారత్, చైనాలు సాగిస్తున్న పోరాటంలో శ్రీలంకకు కీలకపాత్ర ఉంది. అందుకే శ్రీలంకలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను చేజిక్కించుకోవడంలో భారత్, చైనా పోటీ పడుతుంటాయి. భారత్ నుంచి విదేశాలకు, విదేశాలనుంచి భారత్‌కు వచ్చే పోయే ఓడలకు శ్రీలంక కీలకమైన స్టేజిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో శ్రీలంకలో పెరుగుతున్న చైనా ప్రభావం భారత్‌కు ఆందోళన కలిగిస్తోంది. తననుంచి తీసుకున్న రుణాలను చెల్లించడంలో శ్రీలంక విఫలం కావడంతో చైనా 2016లో శ్రీలంకలోని హంబంటోటా ఓడరేవును స్వాధీనం చేసుకుంది. అంతేకాకుండా పొరుగున ఉన్న కొలంబో పోర్ట్ టెర్మినల్ నిర్మాణ నిర్వహణ బాధ్యతలను కూడా చైనా చేపట్టడం గమనార్హం.

## 21 వరకు ఇంటికే పెద్దిరెడ్డి పరిమితం



**విజయవాడ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** ఏపీ ఎస్ఈసీ సంచలన ఆదేశాలు ఇచ్చింది. మంత్రి పెద్దిరెడ్డిని ఇంటి నుంచి బయటకు రాకుండా చూడాలని.. ఈ నెల 21 వరకు మంత్రి పెద్దిరెడ్డి ఇంటికే పరిమితం చేయాలని డీజీపీ గౌతమ్‌సవాంగ్‌ను ఎన్నికల కమిషన్ ఆదేశించింది.. అలాగే మంత్రికి మీడియాతో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్రంతో పాటు చిత్తూరు జిల్లాలోశాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని డిజిపి కి రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఫిర్యాదుకు మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడిన పత్రిక క్లిప్పింగులను జతచేశారు.. ప్రజలు నిర్భయంగా ఓటు వేసేందుకే ఈ చర్యలని ఎస్ఈసీ తెలియజేయడం సంచలనంగా మారింది.మంత్రిపై ఎస్ఈసీ జారీ చేసి ఆర్డర్స్మంత్రిపై ఎస్ఈసీ జారీ చేసి ఆర్డర్స్పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలపై మంత్రి పెద్దిరెడ్డి శుక్రవారం చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఈ చర్యలు ప్రారంభించారనే చర్చ జరుగుతోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ మాటలు విని ఏకపక్షంగా వ్యవహరించే అధికారులను.. తమ ప్రభుత్వం ఉన్నన్ని రోజులూ బ్లాక్ లిస్ట్‌లో పెడతామని మంత్రి అన్నారు. ఏకగ్రీవమైన అభ్యర్థులకు డిక్లరేషన్ ఇవ్వని అధికారుల పేర్లు తీసుకుని.. మార్చి 31 తర్వాత గుణపాఠం నేర్పుతాం' అని పంచాయతీరాజ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హెచ్చరించారు.

## నిమ్మగడ్డ ఆదేశాలను పట్టించుకోను

**తిరుపతి, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** ఏపీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ మంత్రి పెద్దిరెడ్డిపై ఇచ్చిన ఆదేశాలు సంచలనంగా మారాయి. ఇంట్లో నుంచి బయటకు రాకుండా.. మీడియాతో మాట్లాడకుండా చూడాలని డీజీపీని ఆదేశించడం హీట్ పెంచింది. అయితే ఈ ఆదేశాలపై మంత్రి పెద్దిరెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యం, ప్రభుత్వంలో ఉన్న మంత్రిని ఇంట్లో పెట్టాలనే ఆలోచన చేయడం దుర్మార్గం అన్నారు. దేశంలోనే పెద్ద అధికారిలా నిమ్మగడ్డ ఫీలవుతున్నారని.. అఫ్టాల్ ఆయనో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మాత్రమే అన్నారు. చంద్రబాబు దయతలచి ఇచ్చిన పదవిని దుర్వినియోగం చేస్తూ ఆయన కోసం బంట్రోతులా పనిచేస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో నిమ్మగడ్డలా నీచమైన ఆలోచన ఉన్న వ్యక్తి ఎవరూ లేరన్నారు మంత్రి. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇలాంటి ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గమని.. ఇలా చేస్తారని ముందే ఊహించామన్నారు.

నిమ్మగడ్డ ఈ ఆదేశాలు ఇచ్చినా అమలవుతాయా లేదా అన్నది తెలుసుకోవాలి అన్నారు. ఆ ఆదేశాలను పట్టించుకోవల్సిన అవసరం లేదని.. నిమ్మగడ్డలా టీడీపీకి అనుకూలంగా వ్యవహరించే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని.. కాబట్టి ప్రజలు ఏకగ్రీవాలకు సహకరించాలన్నారు.ఏపీ ఎస్ఈసీ మంత్రి పెద్దిరెడ్డిని ఇంటి నుంచి బయటకు రాకుండా చూడాలని.. ఈ నెల 21 వరకు మంత్రి పెద్దిరెడ్డి ఇంటికే పరిమితం చేయాలని డీజీపీ గౌతమ్‌సవాంగ్‌ను ఎన్నికల కమిషన్ ఆదేశించింది.. అలాగే మంత్రికి మీడియాతో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్రంతో పాటు చిత్తూరు జిల్లాలోశాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని డిజిపి కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

తన ఫిర్యాదుకు మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడిన పత్రిక క్లిప్పింగులను జతచేశారు.. ప్రజలు నిర్భయంగా ఓటు వేసేందుకే ఈ చర్యలని ఎస్ఈసీ తెలియజేయడం సంచలనంగా మారింది.

## ఏపీలో మారుతున్న సమీకరణాలు

**విజయవాడ, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** ఏడాదికాలం పాటు సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ఏపీలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. జగన్ సర్కారు నేతృత్వంలో వచ్చిన ఈ ఎన్నికలు గత ఏడాది ప్రారంభమై.. మధ్యలోనే నిలిచిపోయాయి. ఇప్పుడు మళ్లీ ప్రారంభమయ్యాయి. అయితే.. ఈ ఎన్నికలను అన్ని పార్టీలూ ప్రధానంగా భావిస్తున్నాయి. పైగా జగన్ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రధాన ప్రతిపక్షాలు ఈ ఎన్నికలను ప్రధాన అస్త్రంగా వాడుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో తమకు అనుకూలంగా ఉన్న పార్టీలను తమవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో మంచి కేడర్ ఉన్న సీపీఎం అధికార పార్టీ వైసీపీకి మద్దతుగా నిలుస్తుందనే వాదన బలంగా వినిపిస్తోంది.కమ్యూనిస్టు పార్టీలో సీపీఐ ఒంటరిగా వెళ్తున్నా.. టీడీపీకి లోపాయికారీగా మద్దతు ఇస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీకి సీపీఎం క్షేత్రస్థాయిలో మద్దతిచ్చే అవకాశం మెండుగా కనిపిస్తోందని అంటున్నారు. ఇక, మరో కీలక పార్టీగా ఉన్న జనసేన దాదాపు అభ్యర్థులు లేని పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పాత మిత్రుడు టీడీపీకి మద్దతిచ్చే అంశాన్ని లోపాయికారీ నాయకులు చర్చ చేస్తున్నారు. వాస్తవానికి పైకి మాత్రం బీజేపీతో పొత్తు ఉన్న నేపథ్యంలో ఆపార్టీతోనే ముందుకు సాగాలని అనుకున్నా.. జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కీలక ఎన్నికలకు బీజేపీతో కలిసి వెళ్లాలని.. తమతోపాటు బీజేపీకి కూడా గ్రామీణ ప్రాంతాల్లో బలం లేదని.. ఈ నేపథ్యంలో బీజేపీకి మద్దతిచ్చి ప్రయోజనం ఏంటని జనసేన నాయకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో అసలు పోటీకి దూరంగా ఉంటే.. ఇది వైసీపీకి బలం చేకూరుతుందని.. దీంతో టీడీపీకి మద్దతివ్వడం ద్వారా.. అనుకున్న లక్ష్యాన్ని (వైసీపీ దూకుడును నిలువరించడం) సాధించవచ్చని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు టీడీపీ కూడా కలిసి వచ్చే పార్టీలవైపు చూస్తోంది. నగరాలు, పట్టణాల్లో పార్టీకి బలం ఉన్నప్పటికీ.. గ్రామ స్థాయిలో మాత్రం పార్టీ ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో భేషజాలకు తావివ్వకుండా.. కలిసి వచ్చే పార్టీలను బలోపేతం చేసుకుని ముందుకు సాగాలని భావిస్తోంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలు మరో సార్వత్రిక సమరాన్ని తలపిస్తాయని అంటున్నారు పరిశీలకులు. మరి ఈ పంచాయతీ ఎలాంటి రాజకీయ సమీకరణలకు, మార్పులకు వేదిక అవుతుందో చూడాలి.

## బాబుకు క్రిస్టియన్లు... ఉద్యోగులు...

**విజయవాడ, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డం అంటే ఇదే అంటున్నారు పరిశీలకులు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇలా చేస్తున్న ప్రయత్నాల్లో కొన్ని వికటించి.. ఆయనకు ఇబ్బందిగా పరిణమిస్తున్నాయి. కొన్నిరోజుల కిందట ఆలయాలపై జరుగుతున్న వరుస దాడులపై తీవ్రస్థాయిలో ఫైరైన చంద్రబాబు రామతీర్థం ఘట నకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ క్రమంలో సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన క్రిస్టియన్ ముఖ్యమంత్రి కాబట్టే.. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని వివాదాస్పద వ్యాఖ్యలు చంద్రబాబు చేశారు. అంతటితో ఆగకుండా క్రిస్టియన్ కులానికి చెందిన పాస్టర్లకు నెలనెలా రూ.5000 చొప్పున ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారని



దుయ్య బట్టారు. దీంతో క్రిస్టియన్ సమాజం నుంచి చంద్రబాబుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. కొందరు టీడీపీ నుంచి కూడా బయటకు వెళ్లిపోయారు. దీంతో ఈ సమస్య నుంచి బయటకు వచ్చేందుకు మళ్లీ చంద్రబాబు చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఇప్పటికీ.. క్రిస్టియన్లలో చంద్రబాబుపై ఆగ్రహం పోలేదు. ఇదిలావుంటే.. ఇప్పుడు స్థానిక ఎన్నికల విషయంలో చంద్రబాబు తన పార్టీ నేతలను ఉద్యోగుల పై విరుచుకుపడేలా చేశారనే వాదన బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా విజయవాడకు చెందిన టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం.. వరుసగా.. ఉద్యోగ సంఘాల నాయకులను టార్గెట్ చేస్తున్నారు. స్థానిక ఎన్నికల విషయంలో తమకున్న అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఎన్నికల కమిషనర్‌ను విమర్శించారు. ఆయన ప్రస్తుతం ఉన్న రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకోవడం లేదని అన్నారు. ఈ క్రమంలోనే వారు కూడా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పరిణామాలతో ఎన్నికలు ఎక్కడ ఆగిపోతాయని అనుకున్నారో.. ఏమో చంద్రబాబు వెంటనే ఉద్యోగులపై విమర్శలు చేయించారనేది ఉద్యోగ సంఘాల నేతల వాదన. పట్టాభి మరింత రెచ్చిపోయి.. ఉద్యోగ సంఘం నాయకుడు వెంకట్రామి రెడ్డిపై ఒరేయ్.. అరేయ్.. అంటూ.. దూకుడు ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఏ ఉద్యోగిని కదిలించినా.. టీడీపీ వల్ల మాకు అన్నీ తిప్పలే.. అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇది మరింత ముదిరి.. టీడీపీకి మరోసారి ఉద్యోగులు దూరమయ్యే పరిస్థితి వస్తుందని అంటున్నారు పరిశీలకులు.

## ఏపీకి కేంద్రం మరో 496 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** జగన్ సర్కార్‌కు కేంద్రం శుభవార్త చెప్పింది. రెవెన్యూలోటుతో ఉన్న 14 రాష్ట్రాలకు 11వ విడతగా రూ.6,195 కోట్లను కేంద్రం గ్రాంటు రూపంలో విడుదల చేసింది. ఏపీకి రూ.491.42 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ శుక్రవారం తెలిపింది. ఏపీతో పాటూ అసోం, హిమాచల్ ప్రదేశ్, కేరళ, మణిపూర్, మేఘాలయా, మిజోరాం, నాగాలాండ్, పంజాబ్, సిక్కిం, తమిళనాడు, త్రిపుర, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లు ఉన్నాయి. ఆర్థికంగా కష్టకాలంలో ఇది ఓ విధంగా రిలీఫ్ అని చెప్పాలి.మరోవైపు కరోనా కట్టడి కోసం ఏపీకి రూ.324.27 కోట్లు ఇచ్చామని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే తెలిపారు. లోక్‌సభలో వైసీపీ ఎంపీలు అవినాష్ రెడ్డి, రఘురామకృష్ణంరాజు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అయితే సరైన డాక్యుమెంట్లు అందించనందున ఉజ్వల, స్వధార్ పథకాల కింద ఏపీకి నిధులు విడుదల చేయలేదని కేంద్ర మహిళా, శిశు శాఖ మంత్రి స్మృతీ ఇరానీ చెప్పారు.

## నెల నుంచే జైలులోనే కోళ్లు

**నెల్లూరు, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** కొందరు జూదగాళ్ల బెట్టింగ్ పిచ్చికి నోరు లేని కోళ్లు జైళ్లో మగ్గిపోతున్నాయి. పందెం కోళ్లు వివిధ పోలీస్ స్టేషన్లలో బందీగా మారాయి. పందెంరాయుళ్ల వల్ల ఆరుబయట తిరగాల్సిన మూగజీవాలు బందీ ఖానాలో బిక్కుబిక్కుమంటున్నాయి. సంక్రాంతి పండుగ అయిపోయి నెల రోజులు కావొస్తున్నా బెట్టింగ్ గాళ్ల వల్ల కోళ్లు పోలీస్‌స్టేషన్ పాలై అష్టకష్టాలు పడుతున్నాయి.నెల్లూరు జిల్లాలోని పలు మండలాల్లో కొందరు యువకులు, వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులతో కలిసి కోడి పందేలు వేస్తున్నారు. సంక్రాంతి అయిపోయినప్పటికీ అప్పుడప్పుడు ఇలా పందేలు జరుగుతూనే ఉన్నాయి. కానీ, పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా ఆకస్మికంగా దాడులు చేశారు. పందేలు వేస్తున్న యువకులతో పాటు నగదును, కోళ్లను అదుపులోకి తీసుకున్నారు.అయితే, కోళ్లను పోలీస్ స్టేషన్ లాకప్‌లో పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 20 రోజుల క్రితం కొన్ని కోళ్లను పోలీసులు సెల్లో బంధించారు. అప్పటి నుంచి వాటికి ఆహారం, నీరు పోలీస్ సిబ్బందే అందిస్తున్నారు. అయితే నిబంధనల ప్రకారం వాటిని సెల్‌లో ఉంచామని, కానీ కోర్టు ఆదేశాలు వచ్చే వరకు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తమదే అని పోలీసులు అంటున్నారు. కాబట్టి కోళ్లను జైల్లో ఉంచి, వాటిని మేపడం తప్పడం లేదని పోలీసులు చెబుతున్నారు. ఇలా పందెం రాయుళ్ల బెట్టింగ్ పిచ్చికి నోరులేని కోడి పుంజులు ఊచలు లెక్కిస్తున్నాయి.

## సిద్ధార్థరెడ్డి, ఆర్థర్ మధ్య పోరు

**కర్నూలు, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** పంచాయతీ పోరు వైసీపీ, టీడీపీ మధ్య ఉంటే కర్నూలు జిల్లాలోని నందుకొట్కూరులో మాత్రం వైసీపీలోని రెండు వర్గాల మధ్య నడుస్తుంది. నలుగురు మంత్రులు, పార్టీ జిల్లా ఇంఛార్జ్ సమక్షంలో జరిగిన ఈ సమావేశం ఆ రెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టింది. ఏకంగా కొట్టుకునే వరకు వెళ్లింది. రేషన్ వాహనాల సమ పంపిణీతో మొన్నె కొలిక్కి వచ్చిందనుకున్న వర్గపోరు పంచాయతీ పోరుతో మళ్లీ మొదటికొచ్చింది. అక్కడ ఎమ్మెల్యే, పార్టీ ఇంఛార్జ్ ఇద్దరూ అధికారపార్టీకి చెందిన వారే. కానీ వారి మధ్య యవ్వారం ఉప్పు నిప్పుగా ఉంటుంది. ఎమ్మెల్యే ఆర్థర్, నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జ్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మధ్య నెలకొన్న వైరంతో ఒకరినొకరు దూషించుకుంటూ కుర్చీలు పైకెత్తి కొట్టుకునే వరకు వెళ్లారు.పంచాయతీ ఎన్నికలపై మంత్రుల ముందే సమావేశంలోనే నేతలు ఆవేశాలకు పోయారు.తాజా సమావేశానికి పార్టీ ఇంఛార్జ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, అనిల్‌కుమార్, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. వీరి ఎదుటే బాహాబాహీకి దిగాయి ఆర్థర్, సిద్ధార్థరెడ్డి వర్గాలు. నందికొట్కూరు నియోజకవర్గంలో 77 పంచాయతీలు ఉన్నాయి. ఇక్కడ అభ్యర్థుల ఎంపిక ఇబ్బందుల్లో పడింది. రెండు వర్గాల వారూ ఎవరికి వారుగా అభ్యర్థులను బరిలో దించేందుకు సిద్ధం కావడంతో స్వపక్షంలోనే వేడి రాజుకుంది. ఇప్పుడు కొట్టుకునే వరకు వెళ్లడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారింది.ఎమ్మెల్యే ఆర్థర్, పార్టీ ఇంఛార్జ్ సిద్ధార్థరెడ్డి మధ్య సమన్వయం కుదర్చకపోతే వైసీపీ దెబ్బతినే అవకాశం ఉందని కేడర్ ఆందోళన చెందుతుందట. పార్టీ పెద్దలు చెప్పారు కాబట్టి పైకి సర్దుబాటు చేసుకున్నట్టు తలాడించి..తెర వెనక ఒకరిపై మరొకరు పోటీ పెట్టుకుంటే పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టేనని అనుకుంటున్నారు. ఆర్థర్, సిద్ధార్థరెడ్డి మధ్య పంచాయితీ ఈనాటిది కాదు. ఆర్థర్ ఎమ్మెల్యే అయిన నాటి నుంచి గొడవలు ఉన్నాయి. ఇక్కడ ఎవరు పెత్తనం చేయాలన్నది రెండు వర్గాల మధ్య ఎప్పుడూ సమస్యే. ఆ తర్వాత కొంత సర్దుకున్నట్టు కనిపించినా.. నిప్పు మాత్రం ఆరలేదు.ఇదే నియోజకవర్గంలోని పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పంచాయతీ ఎన్నికపై మరో ఉత్కంఠ నెలకొంది. ఇక్కడ పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి అని రెండు పంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామాలు బీజేపీ నేత బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థరెడ్డిల సొంత ఊళ్లు. ఇప్పటి వరకు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చెప్పిన వారే సర్పంచ్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికవుతున్నారు. ఇప్పుడు మాత్రం సిద్ధార్థరెడ్డి సవాల్ విసురుతున్నారు. రాజశేఖర్‌రెడ్డి తమ్ముడి కుమారుడే సిద్ధార్థరెడ్డి. అయినా ఇద్దరూ సై అంటే సై అంటున్నారు. తొలుత రెండు ఊళ్లూ ఇద్దరు పంచుకుంటారని అనుకున్నా.. రెండు పంచాయతీలలోనూ వైసీపీ జెండా ఎగరేయాలని చూస్తున్నారట సిద్ధార్థరెడ్డి. దీంతో నందికొట్కూరు వైసీపీ గొడవలతోపాటు.. ముచ్చుమర్రి పోరు సైతం ఆసక్తి రేకిస్తోంది.

## ప్రియాంకపైనే ఆశలు

**లక్నో, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన) :** ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. అన్ని పార్టీలూ ఇప్పటికే తమ కార్యాచరణను సిద్ధం చేసుకున్నాయి. ఇప్పటికే సమాజ్ వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీలు తాము ఒంటరిగానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. చిన్నా చితకా పార్టీలతో ఈ రెండు పార్టీలు కలసి వెళ్లే అవకాశముంది. కాంగ్రెస్ ను మాత్రం ఈ రెండు ప్రాంతీయ పార్టీలు దరి చేరనివ్వమని తేల్చిచెప్పాయి. దీంతో కాంగ్రెస్ సొంతంగా తన పట్టును పెంచుకునేందుకు ప్రయత్నాలను గత పార్లమెంటు ఎన్నికల తర్వాత నుంచే ప్రారంభించిందిగాంధీ కుటుంబానికి చెందిన ప్రియాంక గాంధీకి ఉత్తర్ ప్రదేశ్ పార్టీ బాధ్యతలను అప్పగించనున్నారు. ఇప్పటికే ప్రియాంక గాంధీ ఉత్తర్ ప్రదేశ్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. గత మూడు దశాబ్దాలుగా ఉత్తర్ ప్రదేశ్ లో కాంగ్రెస్ జెండా ఎగరలేదు. ఈసారైనా అధికారంలోకి ఖచ్చితంగా రావాలన్నది కాంగ్రెస్ పట్టుదల. అందుకోసమే ప్రియాంక గాంధీకి పూర్తి బాధ్యతలను అప్పగించేందుకు పార్టీ సిద్ధమయింది.ఇప్పటి వరకూ రాజ్ బబ్బర్ వంటి నేతలకు పార్టీ బాధ్యతలను అప్పగించినా పెద్దగా ఫలితాలు కన్పించలేదు. ఉత్తర్ ప్రదేశ్ అంటే గాంధీ కుటుంబం సొంత రాష్ట్రంగా భావిస్తారు. నెహ్రూ నుంచి రాహుల్ వరకూ అక్కడే పోటీ చేస్తూ వచ్చారు. అధికారంలోకి రాలేకపోతుండటంతో అన్ని రాష్ట్రాల్లో లాగానే ఉత్తర్ ప్రదేశ్ లోనూ ప్రాంతీయ పార్టీలపైనే ఆధారపడుతూ వచ్చింది. దీంతో క్యాడర్ అనేక నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మళ్లిపోయింది.ఇప్పుడు తిరిగి 403 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే పనిని కాంగ్రెస్ ప్రియాంక గాంధీకి అప్పగించనుంది. గతంలో కేవలం తూర్పు ప్రాంతానికే ప్రియాంక గాంధీని ఇన్ ఛార్జిగా నియమించారు. అయినా ఆ ప్రాంతంలోనూ పెద్దగా ఫలితాలు రాలేదు. అయినా సరే గాంధీ కుటుంబమే ఉత్తర్ ప్రదేశ్ బాధ్యతలను తీసుకోవాలని భావించింది. రెండున్నరేళ్ల తర్వాత జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ కాంగ్రెస్ కు కీలకంగా మారనున్నారు. మరి ప్రియాంక కాంగ్రెస్ కు వేవ్ తీసుకువస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# విశాఖ తరలింపునకు అంతా సిద్ధమా...

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** విశాఖ కేంద్రంగా త్వరలోనే పరిపాలన ప్రారంభించేందుకు సీఎం జగన్ సిద్ధమవుతున్నారా..ఇందుకోసం క్యాంప్ కార్యాలయ నిర్మాణానికి కూడా ప్లాన్ సిద్దం చేశారా..దీనిపై ఎలాంటి అడ్డంకులు వచ్చినా దానికి ప్రత్యామ్నాయాలను కూడా సిద్దం చేశారా..విశాఖ రాజధాని తరలింపు పై మళ్లీ ప్రచారం ఊపందుకుంది.ఏపీకి మూడు రాజధానులను ప్రకటించి దాదాపు ఏడాది పూర్తి కావస్తోంది. రకరకాల కేసులు కోర్టుల్లో ఉండటంతో ఈ అంశం ముందుకు పడట్లేదు. అయితే వీలైనంత త్వరగా విశాఖ కేంద్రంగా పరిపాలన ప్రారంభించేందుకు సీఎం జగన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉగాది నాటికి విశాఖనుంచి పరిపాలన సాగించేలా కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు విశాఖలో అవసరమైన ఏర్పాట్లు.. మౌళిక వసతుల కల్పనపై ప్రభుత్వం ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. సీఎం క్యాంప్ కార్యాలయం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారని సమాచారం.విశాఖ కాపులుప్పాడలో సీఎం క్యాంప్ కార్యాలయ నిర్మాణానికి 113 కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేశారు. సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మాణానికి సంబంధించిన బ్లూ ప్రింట్, డిజైన్లు రెడీ అయ్యాయి. ఇప్పటికే లే అవుట్‌ను ఉడా ఆమోదించి ప్రభుత్వానికి పంపినట్టు సమాచారం. నిర్మాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని.. నిధులు విడుదల చేస్తే.. పనులు మొదలు పెడతామని ప్రభుత్వ పెద్దలకు సమాచారాన్ని చేరవేసినట్టు తెలుస్తోంది. అలాగే వెంటనే 16 కోట్ల రూపాయలను.. అదీ ఈ ఆర్థిక సంవత్సరంలోనే విడుదల చేయాలని కోరినట్టు తెలుస్తోంది.అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజధాని వ్యవహారం హైకోర్టు పరిధిలోకి వెళ్లినందున నిధులను ఏ విధంగా విడుదల చేయాలనేదానిపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతున్నట్టు తెలుస్తోంది. రాజధాని తరలింపు అంశంపై హైకోర్టు యథాతథ స్థితిలో ఉంచాలని ఆదేశాలు జారీచేసినందున నిధుల విడుదల సాధ్యం కాదు. దీంతో సీఎం క్యాంప్ కార్యాలయం ఫైల్ నిలిచిపోయినట్టు సమాచారం. అయితే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా నిధుల విడుదలకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.అనుకున్న విధంగా సీఎం క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనులను ప్రారంభించలేని పక్షంలో విశాఖలోని సర్క్యూట్ గెస్ట్ హౌసులోనో, మరో అతిథి గృహంలోనో సీఎం జగన్ కు బస ఏర్పాటు చేసేలా ప్రభుత్వ పెద్దలు, అధికారులు ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. భద్రతపరంగా ఏది అనువుగా ఉంటుందనే విషయాలపై ఇప్పటికే విశాఖ జిల్లా పోలీసుల నుంచి సమాచారం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏర్పాట్లన్నీ చూస్తుంటే.. ఏది ఏమైనా.. ఉగాది నాటికి సీఎం జగన్ విశాఖకు వెళ్లడం ఖాయమనే భావన అధికారిక వర్గాల్లో బలంగా వ్యక్తమవుతోంది.

# నినాదంగా అమరావతి



**విజయవాడ, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** అన్ని నినాదాలు ఉంటాయి. అవి టైమ్ లీ గానే పాపులర్ అవుతూంటాయి. అలాంటి ఒక అందమైన నినాదమే మూడు రాజధానులు. 2019 డిసెంబర్ లో శీతాకాల సమావేశాల వేళ నిండు సభలో జగన్ మూడు రాజధానుల గురించి చెప్పినపుడు దేశం మొత్తం ఆసక్తిగా చూసింది, చెవులారా విన్నది. ఆ తరువాత 2020లో సగభాగం దాని మీదనే ఒక్క లెక్కన రచ్చ సాగింది. ఇక రెండవ అర్ధ భాగంలో చట్టం అయింది. ఆ మీదట కోర్టులో విచారణ దశలో ఉంది. నాటి నుంచి మూడు రాజధానుల మీద ఆసక్తి మెల్లగా తగ్గిపోతూ వస్తోంది.ఇక జగన్ సర్కార్ చాలా విషయాలని మరచిపోదు, వాటిని తాను మననం చేసుకుంటూ టైమ్ లీగా జనాల ముందు కూడా పెడుతుంది. ప్రత్యేక హోదా అన్నది ఢిల్లీ వెళ్ళినపుడు జగన్ వినతిపత్రాల ద్వారా కేంద్ర పెద్దలకు అందచేస్తారు. హోదా గుర్తుంది ఈ సర్కార్ కి అని జనం అనుకుంటారు. ఆ తరువాత ఆ ఊసు ఉండదు, ఇక ఆ జాబితాలో మూడు రాజధానులు కూడా వచ్చి చేరాయి. జగన్ ఇప్పటికి రెండు స్వాతంత్ర వేడుకలు, రెండు రిపబ్లిక్ వేడుకలను ముఖ్యమంత్రిగా చూశారు. ఇందులో మొదటిది తప్ప మిగిలిన అన్ని జాతీయ పర్వదినాల్లో జగన్ మూడు రాజధానుల ముచ్చట గురించే గట్టిగా చెబుతున్నారు. ప్రభుత్వం కట్టుబడి ఉందని కూడా ఊదరగొడుతున్నారు. కానీ అదెప్పుడు అన్నదే ఇపుడు జనాల నుంచి వస్తున్న ప్రశ్న.ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా గోస్వామి అస్సాం నుంచి వచ్చారు. ఇప్పటిదాకా పనిచేసిన జీకే మహేశ్వరి బదిలీ మీద వెళ్ళిపోయారు. ఇపుడు గోస్వామి ఈ విచారణను తిరిగి చేపట్టాలి. హైకోర్టు తీర్పు అనుకూలంగా వస్తుందో రాదో ఎవరికీ తెలియదు. ఒకవేళ సర్కార్ కి అనుకూలం అయినా కూడా సుప్రీం కోర్టుకు అమరావతి రైతులు కచ్చితంగా వెళ్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తో రాష్ట్ర ప్రభుత్వం పోరాటం ఎన్నెన్ని దశలుగా సాగిందో అంతా కళ్ళారా చూశాక అమరావతి రాజధాని విషయంలో అవతల పార్టీ వారు వెనక్కి తగ్గుతారు అనుకుంటే అది పొరపాటే అవుతుంది మరి.జగన్ కమిట్మెంట్ ని బలంగా చెప్పుకోవడానికి ఆగస్ట్ 15, రిపబ్లిక్ డే ప్రసంగాలలో పదే పదే గట్టిగా మూడు రాజధానుల గురించి ప్రస్తావిస్తున్నారు అన్న మాట ఉంది. అయితే జనంలో దీన్ని ఎంత వరకూ నమ్ముతున్నారు అంటే పేలవమైన జవాబే వస్తోంది. జనమే ఒకవేళ నమ్మితే వారి స్పందనను చూసిన విపక్షం టీడీపీ అసలు ఊరుకోదు కదా. ఇపుడు ఎన్నిసార్లు రాజధానుల ప్రస్థావన వస్తున్నా ఆ వేడి వాడీ కనిపించడంలేదు. ఎందుకంటే అదొక నిర్లిప్తతగా మారిపోయింది. అదొక అందమైన నినాదంగానూ మారిపోయింది. అందుకే రేపటి బడ్జెట్ సెషన్ లో గవర్నర్ ప్రసంగంలో కూడా మూడు రాజధానుల ప్రస్థావన తప్పకుండా ఉంటుందని అపుడే సెటైర్లు పడుతున్నాయి. మరి ఇంతకీ మూడు రాజధానులు కూడా ప్రత్యేక హోదాలా ముగిసిన అధ్యాయమా. లేక దేవతా వస్త్రాల టైప్ కథలాగ కొందరికే కనిపిస్తుందా. ఏమో తలపండిన రాజకీయ విశ్లేషకులకే అర్ధం కావడంలేదు మరి.

# చిన్నమ్మపై పెద్ద ఆశలు



**విజయవాడ, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** రాష్ట్ర రాజకీయాల్లో ఎన్టీఆర్ కి మించిన నాయకుడు లేడు. అది అందరూ ఒప్పుకునే విషయం. ఆయనలా ప్రతీ ఒక్కరికీ తెలిసిన ప్రజా నాయకుడు లేరు అనే ఎవరైనా చెబుతారు. దానికి కారణం ఎన్టీఆర్ సినీ జీవితం. ఆయన మూడు వందల యాభైకి పైగా సినిమాలు చేశారు. దాంతో అన్ని తరాల వారికీ తెర పరిచయం అయిపోయారు. ఆ మీదట రాజకీయాల్లోకి వచ్చి సత్తా చాటారు. దాంతో ఆయన చరిష్మా టాప్ లెవెల్ లో ఉండేది. ఆయన వారసులు రాజకీయ రంగాన చెప్పుకుంటే అటు టీడీపీలో బాలక్రిష్ణ, ఇటు బీజేపీలో దగ్గుబాటి పురంధేశ్వరి కనిపిస్తారు. అయితే బాలక్రిష్ణకు అక్కడ ఎదిగేందుకు స్కోప్ చాలా తక్కువ. మరి బీజేపీ లాంటి జాతీయ పార్టీ మాత్రం చిన్నమ్మ మీద గట్టిగానే ఫోకస్ పెడుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ఎన్టీఆర్ ప్రభావం చాలా ఉంది. ఆయన పెట్టిన టీడీపీని అల్లుడు చంద్రబాబు నడుపుస్తున్నా ఎన్టీఆర్ అసలైన అభిమాన జనం దూరంగానే ఉన్నారు. మరో వైపు ఎన్టీఆర్ లెగసీని ఎవరూ ఇప్పటికీ క్లైయిమ్ చేయలేకపోతున్నారు. ఆ సమయంలో ఆయన కుమార్తె పురంధేశ్వరిని బీజేపీ ముందుంచి ఏపీ రాజకీయా లను నడపాలనుకుంటోంది. బీజేపీ ఈ విషయంలో చాలానే చేస్తోంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా పురంధేశ్వరిని నియమించిన ఆమె కాషాయం పార్టీ ఎన్టీఆర్ బ్లడ్ కి ఇస్తున్న విలువ ఏంటన్నది జనాలకు చెప్పకనే చెప్పింది.ఇక తాజాగా విశాఖలో జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశానికి వేదిక పురంధేశ్వరి ఇల్లు కావడం విశేషం. ఆమె ఇంటికే బీజేపీ రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రము ఖులు వచ్చి ఆతీథ్యం స్వీకరించారు. అంటే ఇది ఒక విధంగా బీజేపీ ఎత్తుగడగానే చూడాలి అంటున్నారు. అలాగే బీజేపీలో చిన్నమ్మకు ఇస్తున్న స్థానాన్ని కూడా మిగిలిన నేతలు గుర్తించాలని కూడా ఒక సూచన ఇందులో ఉందని అంటు న్నారు. ఏపీలో బలమైన సామాజిక వర్గం బీజేపీ వైపుగా మళ్లాలన్నా ఎన్టీఆర్ అభిమాన జనం ఇటు వైపు తిరగాలి అన్నా కూడా చిన్నమ్మను ముందుంచితేనే తప్ప జరిగేది కాద ని బీజేపీ గ్రహించే ఇలా చేస్తోంది అంటున్నారు. బీజేపీ ఏపీ వరకూ కొత్త విధానాన్ని అనుసరిస్తోంది. ఓ వైపు బలమైన కాపు సామాజికవర్గా నికి చెందిన సోము వీర్రాజు రాష్ట్ర పగ్గాలు అప్పగించింది. ఆయన ద్వారా కాపులను దువ్వుతోంది. ఇంకో వైపు పవన్ కళ్యాణ్ తో మైత్రితో బీజేపీ ఆయన వైపు ఉన్న సినీ గ్లామర్‌ని వాడుకోవాలనుకుం టోంది. ఇక పురంధేశ్వరి వంటి వారి ద్వారా తెలుగుదేశం వైపు ఉన్న కొన్ని వర్గాలను, ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకోవాలని చూస్తోంది. వీటిని కనుక జాగ్రత్తగా గమనిస్తే బీజేపీ బహుముఖ వ్యూహంతోనే ముందుకు సాగుతోంది అంటున్నారు. ఈ క్రమంలో బీజేపీలో చిన్నమ్మ పాత్ర అమాంతం పెరిగిపోతోంది. ఆమె మాటకు జాతీయ స్థాయిలో విలువ కూడా ఉందని అంటున్నారు. దాన్ని కనుక ఆమె సామాజికవర్గం నేతలు ఎంత గట్టిగా విశ్వసిస్తే అంత వేగంగా ఏపీలో రాజకీయ పరిణామాలు మారిపోతాయని విశ్లేషిస్తున్నారు.

# అచ్చెన్నా.. ఖర్చీఫ్ వేసేశారు...



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుగతప్రభుత్వంలో ఐదేళ్లు మంత్రిగా పనిచేశారు. అప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నా.. మొదటిసారి కేబినెట్‌లో ఆయనకు చోటు దక్కింది. తొలుత క్రీడలు, యువజన సంక్షేమం, కార్మికశాఖ వంటి శాఖలు అచ్చెన్నకు అప్పగించారు. టీడీపీ అధికారంలోకి వస్తే హోంశాఖ తనదే అని అచ్చెన్న క్లెయిమ్ చేసుకోవడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఇంతకీ ఈ ప్రకటన పోలీసులను బెదిరించడానికా లేక హోంశాఖ పై ముందే ఖర్చీఫ్ వేశారా అన్న చర్చ టీడీపీ వర్గాల్లో నడుస్తుందట?ఇప్పటికి ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు అచ్చెన్నాయుడు. ఒక్కసారి మాత్రమే ఆయన ఓడిపోయారు. 2014 తర్వాత టీడీపీలో సీనియర్ నాయకుడిగానూ ఎదిగారాయన. అప్పటి ప్రతిపక్షంపై మాటల దాడి.. అసెంబ్లీలో, బయటా టీడీపీ స్వరం వినిపించడంలో గట్టిగా వ్యవహరించారు. కానీ.. మనసులో హోంశాఖపై ఆ కోరిక అలాగే ఉండిపోయింది. మంత్రివర్గంలో మార్పులు చేసినా.. హోంశాఖ దక్కలేదు. ఇంతలో మంత్రిగా ఐదేళ్ల కాలం ముగిసిపోయింది. ఇప్పుడు విపక్షపార్టీ ఎమ్మెల్యే అయ్యారు అచ్చెన్న. ఇన్నాళ్లూ తన మనసులోని కోరికపై ఓపెన్ కాని ఆయన.. తాజా పరిణామాలతో అదేంటో బయటపెట్టేశారు.గత ప్రభుత్వ హయాంలో చిన్న శాఖలు నిర్వహించా అన్న అసంతృప్తి అచ్చన్నలో గట్టిగా ఉండేదట..తనకున్న అనుభవానికి.. సామర్థ్యానికి క్రీడలు, కార్మిక శాఖలు చిన్నవి అని భావించేవారని సమాచారం. ఆ తర్వాత జరిగిన మంత్రివర్గ మార్పుల్లో అచ్చెన్నకు కాస్త కీలక శాఖలు దక్కాయి. బీసీ సంక్షేమం, రవాణా శాఖలను అప్పగించారు. మరోసారి మంత్రివర్గ మార్పులు జరిగితే తనకు హోం మంత్రిత్వ శాఖ వస్తుందని అప్పట్లోనే అచ్చెన్న గట్టిగా లెక్కలు వేసుకున్నారట. అప్పటి హోంమంత్రి చినరాజప్ప ఆ పోస్టుకు సరిపోవడం లేదని.. చంద్రబాబు కూడా ఎన్నికల నాటికి హోంశాఖను అచ్చెన్నకు అప్పగించే చాన్స్ ఉందని పార్టీలో విస్తృత ప్రచారం జరిగింది.ప్రత్యర్థి వర్గాలతో.. పోలీసులు, అధికారులతో ఘర్షణ సమయంలో పవర్‌లోకి వచ్చేది మేమే అని రాజకీయ నాయకులు ప్రకటన చెయ్యడం సాధారణం. ఈ విషయంలో అచ్చెన్నాయుడు ఇంకో అడుగు ముందుకేశారు. టీడీపీ అధికారంలోకి రావడంతోపాటు నేనే హోంమంత్రి అని ప్రకటించుకున్నారు. అయితే తన వ్యాఖ్యల ద్వారా పోలీసు శాఖను కంట్రోల్ చెయ్యాలని అచ్చెన్న అనుకుంటున్నారా లేక.. ఈసారి అధికారంలోకి వస్తే హోంమంత్రి అవ్వాల్సిందే అని నిర్ణయించుకున్నారా అన్న దానిపై రాజకీయవర్గాల్లో చర్చ మొదలైంది.ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీసుల కాస్త వెనక్కి తగ్గేలా చేయడమే.. అచ్చెన్న ప్రకటనలోని ఎత్తుగడగా కొందరు చెబుతున్నారు. కాదు కాదు.. పార్టీ అధికారంలోకి వస్తే తనకు ఏ శాఖ ఇవ్వాలో ఇప్పుడే చంద్రబాబుకు చెప్పేసి.. ఆయన్ని ఫిక్స్ చేశారని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. అప్పుడే అధికారం మాదే.. ఫలానా శాఖకు నేనే మంత్రి అని చెప్పడమే కొంత విచిత్రంగా ఉందట. కాకపోతే తన మనసులో ఇన్నాళ్లూ గూడు కట్టుకుని ఉన్న కోరికను ఎలాగైతే బయటపెట్టేశారు. అచ్చెన్నాయుడు కల నెరవేరుతుందో లేదో తెలియాలంటే మూడేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల వరకు ఆగాల్సిందే.

# తాడిపత్రిలో దాయాదుల పోరు

**అనంతపురం, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** గత ఎన్నికల్లో జేసీ బ్రదర్స్ కంచుకోటలో వైసీపీ పాగా వేసింది. ఆ తర్వాత ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణలు నెలకొన్న ఈ తరుణంలో తొలిసారిగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు తాడిపత్రిలో హీట్ పుట్టిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రిపీట్ కాకుండా చేసుకునేందుకు జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యూహాలు,పట్టు నిలుపుకునే ప్రయత్నంలో పెద్దారెడ్డి దూకుడుతో దాయాదుల పోరు సీమలో ఆసక్తి రేపుతుంది.స్థానిక ఎన్నికల్లో పట్టు నిలుపుకునేందుకు అనంతపురం జిల్లాలో రెండు కీలక వర్గాలు సమాయత్తమవుతున్నాయి. మొన్న తాడిపత్రిలో జరిగిన అల్లర్లు నేపథ్యంలో పోలీసులు గట్టి నిఘా ఉంచడంతో ఇటు జేసీ, అటు పెద్దారెడ్డి వర్గీయులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఎక్కడా తమ యాక్టివిటీస్ బయటకు రాకుండా ఇన్నర్ పాలిటిక్స్ చేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా పెద్దారెడ్డి అడుగులు వేస్తుంటే..జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం అన్ని చోట్లా అభ్యర్థులను నిలిపి వైసీపీకి గట్టి పోటీ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. టిడిపి నేతలతో మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసిన జేసీ కుటుంబం అంతర్గతంగా సమావేశాలు నిర్వహిస్తూ అన్ని గ్రామాల్లో పోటీ ఉండేలా చూస్తున్నారు. రెబల్స్ బెడద లేకుండా అన్ని చోట్ల సింగిల్ అభ్యర్థిని బరిలో నిలిపే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకించి వైసీపీ నేతలు ఎక్కడా ఏకగ్రీవం చేసుకోకుండా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు మాత్రం రెండు వర్గాలపై ఒక కన్నేసి ఉంచారు.ఇటు పెద్దారెడ్డి కూడా అసెంబ్లీ ఎన్నికల రిజల్ట్‌నే పంచాయతీ ఎన్నికల్లోనూ చూపించాలని పట్టుదలతో ఉన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉండగా?వీటిలో పెద్దవడుగూరు, యాడికి మండలాలు వైసీపీకి బలంగా ఉన్నాయి. ఇక తాడిపత్రి, పెద్దపప్పూరు మండలాలు టీడీపీకి అనుకూలంగా ఉన్నాయి. మొత్తం 85 పంచాయతీల్లో సింహ భాగం గెలుచుకునేలా పెద్దారెడ్డి వ్యూహాలు రచిస్తున్నారు. జేసీకి ధీటుగా సమావేశాలు నిర్వహిస్తూ..టీడీపీ నేతలను తమ వైపుకు తిప్పుకునేలా వ్యూహాలకు పదును పెడుతున్నారు.ఇటీవల తాడిపత్రిలో జరిగిన అల్లర్లు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. సుమారు పది రోజుల పాటు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటం పోలీసులకు సవాల్‌గా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ పంచాయతీ ఎన్నికలు రావడంతో..ఎప్పుడు ఏం జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులు ఇప్పటికే ఇరు వర్గాలపై నిఘా ఉంచారు. నామినేషన్ల అనంతరం తాడిపత్రి నియోజకవర్గంలో వాతావరణం మరింత వేడెక్కే అవకాశం కనిపిస్తోంది.

# ఉక్కుకు ఎవరు దిక్కు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 6, (ప్రజాపాలన) :** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ అరవై దశకంలో ఒక ఉద్యమం మొదలైంది. ఆ తరువాత అది పెరిగి పెద్దదై పదేళ్ళ పాటు కొనసాగింది. మొత్తానికి నాటి ప్రధాని ఇందిరా గాంధీని సైతం తల ఒగ్గేలా చేసి విశాఖకు ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నారు. విశాఖ ఉక్కు ఉద్యమంలో ఎంతో మంత్రి త్యాగమూర్తులు పాలుపంచు కున్నారు. అలాగే తమ ప్రాంతంలో ఉక్కు పరిశ్రమ వస్తే మేలు జరుగుతుందని రైతులు స్వచ్చందంగా భూములు ఇచ్చారు. చవకగా వాటిని ప్రభుత్వ పరం చేశారు. అలా 1971లో ఇందిరా గాంధీ చేతుల మీదుగా విశాఖ ఉక్కు కర్మాగారానికి శంఖుస్థాపన జరిగింది.ఇక ఆ తరువాత పదేళ్ళ కాలంలో ఉక్కు కర్మాగారం నిర్మాణం జరుపుకుంది, 1981 నుంచి కార్యకలాపాలు మొదలయ్యాయి. అపుడు కూడా కేంద్రంలో ఇందిరాగాంధీయే ఉన్నారు. మొత్తానికి నాటి కాంగ్రెస్ ఏలికలు దేశంలోనే భారీ పరిశ్రమలలో ఒకటి అయినా ఉక్కుని విశాఖలో స్థాపించి ఆంధ్రుల మన్ననలు అందుకున్నారు. నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన విశాఖ ఉక్కు ఎన్నో అవార్డులు రివార్డులు సాధించింది. ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకుని దేశంలోని నవరత్నాలలో ఒకటిగా నిలిచింది. అటువంటి ఉక్కు పరిశ్రమను మరింతగా పెంచి పెద్దది చేయాల్సిన బీజేపీ పాలకులు ఏకంగా ప్రైవేట్ పరం చేస్తున్నారు.విశాఖ ఉక్కు పరిశ్రమను నూటికి నూరు శాతం వాటాలను విక్రయించడానికి కేంద్రం తాజాగా నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఇది నిజంగా బాధాకరమని విశాఖ వాసులు అభివృద్ధికాముకులు అంటున్నారు. గత మూడేళ్ళుగా విశాఖ ఉక్కు



నష్టాలలో ఉంది. దానికి కారణం సొంత గనులు లేకపోవడం ఇతరత్రా అనేక సమస్యలు కూడా ఉన్నాయి. వాటిని సరిదిద్ది దేశంలోనే సాగర తీరంలో ఉన్న ఏకైన ఉక్కు పరిశ్రమను కాపాడాల్సిన ఢిల్లీ పెద్దలు ఇదే అదనుగా అమ్మకానికి పెట్టడం పట్ల విశాఖ వాసులతో సహా ఆంధ్రులంతా కూడా ఆందోళన చెందుతున్నారు. విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేస్తే ఇక విశాఖకు ఏమీ మిగిలిఉండదు అని కూడా అంటున్నారు. ఉక్కు సిటీ అన్న పేరు కూడా చెరిగిపోతుంది అంటున్నారు. విశాఖ ఉక్కు కోసం వేలాది ఎకరాలను నాడు సేకరించారు. మరి అటువంటి ఉక్కుని ప్రైవేట్ పరం చేస్తే ఉపాధి అవకాశాలు ఎటూ ఉండవు, అనుబంధ రంగాలు కూడా కునారిల్లుతాయి. మరి ఇదే జరిగితే ఉక్కుకు ఇచ్చిన భూములు ప్రైవేట్ వారి పరం చేయడం ఎందుకు అన్న మాట కూడా వస్తోంది. విశాఖ ఉక్కుకు రైతులు ఇచ్చిన భూములు తిరిగి ఇచ్చేయాలని ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి తాజాగా డిమాండ్ చేశారు. బీజేపీ ఏలుబడిలో అంతా ప్రైవేట్ మయం తప్ప కొత్తగా నిర్మించినది లేదని ఆయన విమర్శించారు. విశాఖ ఉక్కుని ప్రభుత్వం కొనసాగించాలని వామపక్షాలు కోరుతున్నారు. మరో ఉక్కు ఉద్యమాన్ని నిర్మిస్తామని చెబుతున్నారు. కానీ ఉద్యమాలకు వేళ కాని ఈ వేళలో విశాఖ ఉక్కు నిలుస్తుందా. దానిని కాపాడే దిక్కు ఎవరు అన్న ప్రశ్నలు వస్తున్నాయి.



# భారీ ఆఫర్స్ మధ్య ఆర్ఆర్ఆర్.. ప్రమోషన్స్ మొదలైతేనే..??

దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా ఎలాంటి రికార్డులు బ్రేక్ చేస్తుందో తెలియదు గాని విడుదలకు ముందే భారీ ఆఫర్ల తో రికార్డు క్రియేట్ చేస్తోంది. ఆర్ఆర్ఆర్ ఇప్పుడు దక్షిణాదిన మాత్రమే కాదు ఉత్తరాది భారత్ లో కూడా భారీ ఆఫర్ పొందినట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం.. ఆర్ఆర్ఆర్ మూవీకి బాలీవుడ్ ఏఏ ఫిలిమ్స్ సంస్థ భారీ మొత్తం




ఆఫర్ చేసినట్లు తెలుస్తుంది. ఈ సంస్థ అన్ని బాషలతో పాటు విదేశీ హక్కులను కూడా కలిపి 500 కోట్లకు ఆఫర్ చేసిందని టాక్. అయితే ఆర్ఆర్ఆర్ పెద్ద సినిమానే అయినప్పటికీ బాహుబలి రేంజిలో మాత్రం బజ్ క్రియేట్ చేయలేదు. బాహుబలి స్థాయికి చేరుతుందని కూడా చెప్పలేం అంటున్నాయి సినీ వర్గాలు.

కానీ ఎన్టీఆర్ రాంచరణ్ లాంటి స్టార్ హీరోలు ఉండటం వలన ఈ సినిమా రికార్డులు క్రియేట్ చేయడానికి ఆస్కారం ఉంది. ఆర్ఆర్ఆర్ నుండి ప్రమోషన్స్ మొదలైతే గాని మనకు ఈ సినిమా కెపాసిటీ విషయం అర్థం కాదు. మరి రాజమౌళి తన బృందంతో ప్రస్తుతం క్లైమాక్స్ షూట్ చేస్తున్నాడు. ఈసారి ప్రమోషన్స్ ఎలా ప్లాన్ చేస్తాడో చూడాలి. ఇదిలా ఉండగా.. ఈ సినిమాలో రాంచరణ్ అల్లూరి సీతారామ రాజుగా ఎన్టీఆర్ కొమరం భీమ్ పాత్రలో నటిస్తున్నారు. స్టార్స్ అలియాభట్ అజయ్ దేవగన్ ఒలివియా మోరిస్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. దానయ్య నిర్మిస్తుండగా.. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నాడు.


# మహేష్ సర్కారు వారి పాట 'హాలీవుడ్'ను తలపిస్తుందా?




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం సర్కారు వారి పాట సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ పరశురామ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సినిమా పై ప్రేక్షకులలో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ప్రస్తుతం దుబాయ్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుండి రోజుకో వర్కింగ్ స్టిల్ పోస్ట్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే షార్జా ఎడారి లో ఓ షెడ్యూల్ పూర్తి చేసుకుంటుంది. ఈ సినిమాకు సంబంధించిన వార్తలు చాలానే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా పోస్ట్ చేసిన ఓ వీడియోలో మహేష్ బాబుతో పరశురామ్ హాలీవుడ్ లెవెల్ ఫైట్స్ ప్లాన్ చేసినట్లు తెలుస్తుంది. టాలీవుడ్ లో హాలీవుడ్ హీరోలా అనిపించే మహేష్.. సర్కారు యాక్షన్ సన్నివేశాలలో అచ్చం అలాగే కనువిందు చేస్తాడని టాక్ నడుస్తుంది. ఇంతకుముందు మహేష్ యాక్షన్ సీన్స్ బాగానే చూసాం కానీ ఈసారి అంతకు మించి అనేలా ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో హీరోగా నటిస్తూనే మహేష్ నిర్మాణంలో కూడా భాగస్వామ్యం అయ్యాడు. పరశురామ్ దర్శకత్వంలో మహేష్ ఈసారి సర్కారు వారి పాటతో హిట్ కొడతాడని అంచనా వేస్తున్నారు. ఇన్ని అంచనాల మధ్య రూపొందుతున్న ఈ సినిమాలో మహేష్ సరసన కీర్తిసురేష్ రొమాన్స్ చేయనుంది. వీరిద్దరి కెమిస్ట్రీ సినిమాలో హైలైట్ అవుతుందని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అయితే దుబాయ్ షెడ్యూల్ త్వరలోనే కంప్లీట్ అవుతుందట. ఆ వెంటనే మళ్లీ హైదరాబాద్‌లో షూట్ ప్రారంభిస్తారట. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేయనున్నారు మేకర్స్.

# ఓవర్సీస్‌లో 'ఆచార్య' హవా.. బిజినెస్ ఎంతో తెలుసా?

మెగాస్టార్ చిరంజీవి సినిమాలకు ప్రేక్షకుల్లో ఎంతటి క్రేజ్ ఉంటుందో అందరికీ తెలిసిందే. ఇక ఆయన సినిమాల బిజినెస్ గురించి కూడా తెలిసిందే. ఈ చిత్రం హక్కులు హాట్ కేకుల్లా అమ్ముడవుతుంటాయి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో భారీగా బిజినెస్ జరుగుతున్నట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఓవర్సీస్ లోనూ 'ఆచార్య' సత్తా చాటుతున్నాడట! ఈ చిత్ర షూటింగ్ మరో నెల రోజుల్లో పూర్తి కానుంది. ఇప్పటికే రిలీజ్ డేట్ కూడా ప్రకటించింది యూనిట్. మే 13న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. లేటైనా పర్లేదు.. బొమ్మ అదిరిపోవాలని దర్శకుడితో చెప్పా



డట చిరు. దీంతో.. అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా తెరకెక్కిస్తున్నాడట సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కొరటాల. ఇక తెలుగు రాష్ట్రాల్లో ప్రీ రిలీజ్ బిజినెస్‌లో దుమ్ము రేపుతున్నాడు మెగాస్టార్. చిరు గత సినిమాల రికార్డులన్నీ తిరగరాస్తున్నాడు ఆచార్య. ఈ చిత్రం నైజాం హక్కులు రూ. 42 కోట్లకు అమ్ముడుపోయాయి. వరంగల్ శ్రీను ఈ రైట్స్ ను ఇప్పటికే సొంతం చేసుకున్నాడు. మరోవైపు.. ఆంధ్రా సీడెడ్ కలిపి రూ. 60 కోట్లకు పైగానే బిజినెస్ జరిగింది. ఇక మిగిలిన ఓవర్సీస్ లోనూ అన్నయ్య రేంజ్ కు తగ్గకుండా బిజినెస్ సాగుతోంది. విదేశీ హక్కుల కోసం రూ. 20 కోట్లకు పైగానే కోట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో.. విడుదలకు ముందే 'ఆచార్య' రూ. 120 కోట్ల మేర బిజినెస్ చేస్తున్నట్టు లెక్కలు అందుతున్నాయి. మరి ఫైనల్ ఫిగర్స్ ఎంత అనేది త్వరలో తేలనుంది. బిజినెస్ లో దుమ్ము లేపుతున్న 'ఆచార్య'.. తెరపై ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

# ఆరాధ్యను రానివ్వకుండా ఐశ్వర్యరాయ్ మోకాలడ్డేస్తోందా?

మాజీ విశ్వసుందరి ఐశ్వర్యారాయ్ వెండితెర నాయికగా ఉన్నత శిఖరాల్ని అధిరోహించిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోయిన్‌గా ఐశ్వర్యారాయ్ సుమారు రెండు దశాబ్దాల పాటు బాలీవుడ్ ని ఏలారు. ఆ తర్వాత బచ్చన్‌ల కోడలు అయ్యారు. ఇక ఇటీవలి కాలంలో ఐష్ కెరీర్ ఆశించినంత లేకపోయినా.. తన గురువు మణిరత్నం దర్శకత్వంలో పొన్నియన్ సెల్వన్ లాంటి భారీ హిస్టారికల్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తుండడం ఆసక్తిని పెంచుతోంది. సరిగ్గా ఇలాంటి వేళ ఐశ్వర్యారాయ్ తర్వాత తన వారసురాలు బరిలో దిగుతుందా? ఐష్ కుమార్తె ఆరాధ్యబచ్చన్ బాలనటిగా ఆరంగేట్రం చేస్తుందా? అంటూ అభిమానుల్లో ఒకటే సందిగ్ధత వ్యక్తమవుతోంది. ఇంతకుముందే అభిషేక్ బచ్చన్ తన భార్య ఐశ్వర్యారాయ్ కి బిలేటెడ్ గా బర్త్ డే శుభాకాంక్షలు చెబుతూ ఐష్-ఆరాధ్య ఉన్న ఫోటోని షేర్ చేశారు. ఈ ఫోటోలో వడి వడిగా ఎదిగేస్తున్న ఆరాధ్య రూపం ఆకర్షిస్తోంది. నిజానికి బచ్చన్ ల మనవరాలిగా ఆరాధ్య తెరంగేట్రం ఈపాటికే జరిగేదే. కానీ ఐశ్వర్యారాయ్ ఇంకా వద్దని అంటున్నారని.. డాడీ అభిషేక్ తనని నటిగా మలిచేందుకు తొందరపడుతున్నా.. మమ్మీ రూపంలోనే ఆరాధ్యకు బ్రేక్ పడుతోందని



ఇంతకుముందు బాలీవుడ్ మీడియాలో కథనాలొచ్చాయి. కానీ ఐశ్వర్యారాయ్ షేడ్ .. పాపా అభిషేక్ కళ్లతో పుట్టిన ఆరాధ్య బచ్చన్ నటిగా వస్తే ఏ మేరకు మెప్పిస్తుంది? అన్నది ఆసక్తికరంగానే మారింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐశ్వర్యారాయ్ వీరాభిమానులు ఆరాధ్య నటి అవ్వాలని కోరుకుంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక శ్రీదేవి కూతురు మరో శ్రీదేవిని తలపించలేదన్న విమర్శలు ఉన్నట్టే ఐశ్వర్య కూతురు మరో ఐశ్వర్యారాయ్ ఎలా అవుతుంది? అన్న విమర్శలు కూడా ఉండనే ఉంటాయి. మరి ఇన్నిటిని నెగ్గుకుని ఆరాధ్య కూడా నటనలో ప్రవేశిస్తుందా? ఎలాంటి కెరీర్‌ని ఎంచుకుంటుంది.. ఎలా ముందుకు వెళుతుందో చూడాలి.

# ఇన్‌స్టాలో అరుదైన ఫీట్ సాధించిన అక్కినేని కోడలు!!

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ సమంతకు సినీ ఇండస్ట్రీలో ఎంతటి క్రేజ్ కలిగిఉందో అందరికి తెలిసిందే. సమంత తెలుగు ఇండస్ట్రీకి ఏమాయ చేసావే సినిమాతో పరిచయం అయింది. ఫస్ట్ సినిమా సూపర్ హిట్ కావడంతో వరుసగా ఆఫర్స్ దక్కించుకొని స్టార్ హీరోల సరసన సూపర్ హిట్ సినిమాలు చేసింది. ప్రస్తుతం సమంత వెబ్ సిరీస్ తో బాలీవుడ్ డెబ్యూ చేయనుంది. ఆమె నటించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ 2 త్వరలో విడుదల కాబోతుంది. తాజాగా సామ్ ఇంస్టాగ్రామ్ లో అరుదైన ఫీట్ అందుకుంది. సోషల్ మీడియాలో ఎల్లప్పుడూ యాక్టీవ్ గా ఉండే సామ్ ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన ఫోటోలు వీడియోలు పోస్ట్ చేస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటుంది. తాజాగా సామ్ ఇంస్టాగ్రామ్ లో 15 మిలియన్స్ ఫాలోయర్స్ సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ సమంత ఓ స్పెషల్ వీడియోను అభిమానులతో పంచుకుంది. పదిహేను మిలియన్ల బలం ఉంది అన్నట్లుగా నోట్ జతచేసింది. ఇక వీడియోలో సమంత తన ఇన్స్టాగ్రామ్ ఫ్యామిలీలో భాగమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపింది. తన అభిమానులు అనుచరులు చూపిన ప్రేమ వల్లనే తాను ఈ స్థితిలో ఉన్నానని సామ్ తెలిపింది. ఎల్లప్పుడూ సోషల్ మీడియాలో చురుకుగా ఉండే సామ్ అప్పుడప్పుడు ఫ్యాన్స్ తో చిట్ చాట్ చేస్తోంది. కెరీర్ లో ఫస్ట్ టైం



బాలీవుడ్ వెబ్ సిరీస్ లో కనిపించనుంది. ఎప్పటినుండో కోరుకుంటున్న నెగటివ్ రోల్ ది ఫ్యామిలీ మ్యాన్2 రూపంలో ఎదురైందని చెబుతోంది సామ్. ప్రస్తుతం సమంత చేతిలో తమిళ మూవీ కాతువాకుల రెండు కాదల్ తో పాటు గుణశేఖర్ దర్శకత్వంలో శకుంతలం సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తుంది.

# ఓం నమః శివాయ.. హీరో రామ్ గెటప్ చూశారా?!



ఎనర్జిటిక్ హీరో రామ్ పేరు వినపడ గానే.. స్టయిలిష్ కటౌట్ కళ్లముందు కదలాడుతుంది. స్మైలింగ్ ఫేస్ తో కూడిన హ్యాండ్సమ్ లుక్ మైండ్లో మెదులుతుంది. కానీ.. అతడి లేటెస్ట్ గెటప్ చూసి ఒక్కసారిగా స్టన్ అవు తున్నారు అందరూ! తన రూపాన్ని పూర్తిగా మార్చేసిన రామ్.. ఇంతకు ముందెన్నడూ చూపించని లుక్ ను ఆడియన్స్ కు పరిచయం చేశాడు. నుదుటితోపాటు చేతులకూ మూడు నామాల విబూది రాసుకున్న రామ్.. మెడతోపాటు చేతికీ రుద్రాక్షలు కట్టుకున్నాడు. అయితే.. కళ్లకు మాత్రం స్టయిలిష్ కళ్లద్దాలను తగిలించాడు. ఈ నెవ్వర్ బిఫోర్ లుక్ ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు రామ్. తన ట్విటర్ అకౌంట్లో ఈ ఫొటోను పోస్ట్ చేశాడు. ఈ ఇమేజ్ కు.. ఓం నమఃశివాయ అని క్యాప్షన్ ఇచ్చిన హీరో.. 'స్మాల్ బ్రేక్.. ఐ విల్ బీ బ్యాక్' అంటూ రాసుకొచ్చాడు. ఈ ఫొటో చూసి అవాక్కవుతున్న నెటిజన్లు.. ఇది సినిమా గెటప్ అయ్యుండుంటుందా? నిజజీవితానికి సంబంధించిందా? అని చర్చించుకుంటున్నారు. వచ్చే నెలలో మహాశివరాత్రి ఉంది. ఒకవేళ ఆ పర్వదినాన్ని పురస్కరించుకొని శివమాల ఏమైనా ధరించి ఉంటాడా? అని కూడా ఆలోచిస్తున్నారు. మరి ఈ స్టిల్ దేనికి సంబంధించినది అన్న విషయం తెలియాల్సి ఉంది.

# ప్రియాంక చోప్రా ఇంట్లోకి వెళ్లిన జాక్వెలిన్..!





బీ-టౌన్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్ గురించి అందరికీ తెలిసిందే. కానీ.. ఆమె ముంబైలోనే కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న సంగతి మాత్రం చాలా మందికి తెలియదు. ఫేమస్ బాంద్రా ఏరియాలోని రెంట్ హౌస్ లో ఉంటోందీ బ్యూటీ. చాలా కాలంగా తన రేంజ్ కు తగిన ఇంటికోసం సెర్చ్ చేస్తోందీ బ్యూటీ. ఎట్టకేలకు తనకు నచ్చిన ఇల్లు దరొకడంతో కొనేసింది. అది ఎవరిదో కాదు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రాది! గతంలో ప్రియాంక అందులో నివాసం ఉన్నారు. ఆమె పెళ్లయ్యే వరకూ అక్కడే ఉన్నారు. 2018 లో అమెరికన్ గాయకుడు నిక్ జోనాస్తో వివాహం అనంతరం ఆమె ఈ ఇంటిని వదిలిపెట్టారు. రూ. 7 కోట్లు విలువ కలిగిన ఈ ఇంటికి చాలా ప్రత్యేకతలున్నాయి. ఈ హౌస్ ఎంతో విశాలంగా ఉంటుంది. అంతేకాకుండా.. ఈ ఇంట్లో బాల్కనీ హైలెట్ గా నిలుస్తుంది. ఆ బాల్కనీలో నిలబడితే ముంబై వ్యూ మొత్తం అద్భుతంగా కనిపిస్తూ ఉంటుంది. ఇక మిగిలిన సౌకర్యాలు కూడా అత్యద్భుతంగా ఉంటాయి. తన వివాహం తరువాత భర్త నిక్తో కలిసి అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో ఖరీదైన భవనం కొనుగోలు చేసింది ప్రియాంక. శాన్ ఫెర్నాండో వ్యాలీలో ఉన్న ఆ బిల్డింగ్ ను 20 మిలియన్లు వెచ్చించి కొనుగోలు చేసింది. ఎంతో విలాసవంతమైన ఈ ఇంట్లోని వస్తువులన్నీ లగ్జరీగా ఉంటాయి. ఎంతగా అంటే.. ఈ ఇల్లు కొనుగోలు చేసినప్పుడు.. మీడియాలో హెడ్ లైన్స్ నిలిచారు ప్రియాంకా నిక్. దీంతో.. ముంబైలోని ఇల్లు ఖాళీ అయ్యింది. ఇక కొన్ని సంవత్సరాలుగా మంచి ఇంటికోసం వెతుకుతున్న జాక్వెలిన్.. చివరకు ప్రియాంక ఇంటిని ఎంచుకుంది. సోషల్ మీడియాతోపాటు ఆన్ స్క్రీన్ లోనూ భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న జాక్వెలిన్.. ప్రస్తుతం పలు చిత్రాలతో బిజీగా ఉంది. ప్రస్తుతం సైఫ్ అలీ ఖాన్తో కలిసి నటిస్తున్న 'భూత్ పోలీస్'తోపాటు.. రణ్వీర్ సింగ్ సరసన నటిస్తున్న 'సర్కస్' చిత్రంతో బిజీగా ఉంది జాక్వెలిన్.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com